

యువ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



ఓటేద్దాం.. వేయిద్దాం..

- 3కే వాక్‌లో నినదించిన యువత
- కర్తవ్యంగా భావించి ఓటింగ్‌లో పాల్గొనాలి : ముఖేష్ కుమార్ మీనా

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 27: ఓటు వేద్దాం.. వేయిద్దాం. ఓటు వేయండి గళం వినిపించండి.. ఓటు విలువ తెలుసుకో.. మంచి నేతను ఎన్నుకో. ఓటు విలువ తెలుసుకో.. తలరాతను మార్చుకో. ప్రలోభాల ఓటు.. ప్రగతికి చేటు.. అంటూ యువత నినదించింది. ఓటరు అవగాహన కోసం లెట్స్ ఓట్ సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా గుంటూరులో 3కే వాక్ నిర్వహించింది. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్న యువత పెద్దసంఖ్యలో ఈ 3కే వాక్‌లో ఉత్సాహంగా పాల్గొంది. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి 3 కే వాక్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమైన ఈ నడక మదర్ థెరిస్సా విగ్రహం, కొరిటిపాడు, ఐటీసీ హోటల్ మీదగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు సాగింది. అంతకుమందు ఓటు వినియోగంపై యువత చేత రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేయడానికి మే 13న యువ ఓటర్లు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా మిగిలిన వారితో కూడా ఓటు వేయించేలా కృషి చేయాలని యువతకు సూచించారు. ఓటరు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్న లెట్స్ ఓట్ సంస్థ నిర్వాహకులను అభినందించారు.



మొదటి సారి ఓటు వినియోగించుకునే విద్యార్థినిలు

ఓటింగ్‌పై అవగాహన..

రాష్ట్రంలో పోలింగ్ నమోదు శాతం గణనీయంగా పెంచేందుకు జిల్లాల వారీగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ముఖేష్‌కుమార్‌మీనా తెలిపారు. మధ్య తరగతి, ఉన్నత మధ్య తరగతి వర్గాలకు చెం దిన వారు ఓటు హక్కు వినియోగించుకునేలా వారు నివసిస్తున్న ప్రాంతాల్లోని వెల్ఫేర్ అసోసియేషన్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైజాగ్, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి నగరాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉందని ఆయా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి, యువకులు 43,500 మందిని ఓటర్లుగా నమోదు చేశామన్నారు. వీరందరూ ఓటు వేయడంతో పాటు వారి కుటుంబసభ్యులు, స్నేహితులు కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద లైన్లలో నిల్చోవాలన్న కొద్దిపాటి నిర్లిప్తత వల్ల ఓటు విని యోగంలో ఆసక్తి చూపడం లేదన్నారు. వారం దరిలో ఓటుపై అవగాహన కల్పించి, ఓటింగ్‌లో పాల్గొనేలా యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. జేసీ రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ చేకూరి కీర్తి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పెద్ది రోజా, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కే రాజ్యలక్ష్మి, ఆర్డీవో శ్రీకర్, లెట్స్ ఓట్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ ప్రొఫెసర్ కే మాలకొండయ్య, కో ఆర్డినేటర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



3కే వాక్‌లో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే విద్యార్థులు

రాత్రికి..రాత్రే స్థలాల కబ్జా

- ఆస్తుల రక్షణపై యజమానుల్లో భయం
- నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి యథేచ్ఛగా ఆక్రమణలు
- అడ్డుకునే వారిని కేసులతో భయపెడుతున్న నేతలు



- పిడుగురాళ్లలో స్థలాల వద్ద బోర్డులు ఏర్పాటు చేసుకున్న ఆర్యవైశ్యులు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 27: ఈ స్థలం మాది.. మా ఫోన్ నెంబర్ ఇది.. అంటూ జనావాసాల మధ్య ఉన్న స్థలాలకూ బోర్డులు పెట్టుకునే పరిస్థితి వచ్చిందంటే యజమానులు ఏ స్థాయిలో ఆందోళన చెందుతున్నారో అర్థమవుతుంది. సాధారణంగా శివార్లలో జనావాసాలతో సంబంధం లేకుండా ఉండే మారుమూల ప్రాంతాల్లోని లేఅవుట్ల వద్ద యజమానులు తమ స్థలాల రక్షణకు సంబంధించి బోర్డులు ఏర్పాటు చేసుకుంటారు. కానీ గురజాల నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఐదేళ్లలో ఓ సామాజికవర్గానికి చెందిన వారి స్థలాలు రాత్రికి రాత్రే కబ్జాకు గురయ్యాయి. ఆస్తికి సంబంధించిన అన్ని రకాల దస్తావేజులు ఉన్నా వాటిల్లోని చిన్నచిన్న లోపాలను అవకాశం చేసుకుని అధికార పార్టీకి చెందిన కొందరు ఆక్రమించేశారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల పట్టణాలలో ఇలాంటి కబ్జాలు అత్యధికంగా జరిగాయి. పిడుగురాళ్లలో సత్యసాయి కల్యాణ మండపం సమీపంలోని ఓ స్థలం ఎన్నో ఏళ్లుగా పట్టణానికి చెందిన ఓ ఆర్యవైశ్య కుటుంబం ఆధీనంలో ఉంది. కరాలపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆస్తి కబ్జాకు యత్నించగా ఆర్య వైశ్య నేతలు అడ్డుకున్నారు. దీంతో ఈ పంచాయితీ స్టేషన్‌కు చేరింది. చివరకు కొందరు జోక్యం చేసుకుని రాజీ చేశారు. పట్టణంలోని మరో ప్రాంతంలో 10 సెంట్ల స్థలానికి సంబంధించి 1962 నుంచి లింకుడాక్యుమెంట్లు కలిగి ఉన్న ఆస్తిపై గత ఏడాది జూలైలో పిడుగురాళ్ల, మాచవరం మండలాలకు చెందిన కొందరు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. తమ పూర్వీకుల ఆస్తిగా దానిని రిజిస్ట్రేషన్ చేసేందుకు యత్నించారు. ఆర్యవైశ్య సామాజికవర్గ నేతలు కొందరు రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అడ్డుపడటంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత సదరు యజమాని ఆ స్థలంలో బోర్డు ఏర్పాటు చేసుకున్నారు. దాచేపల్లిలోని గ్రోమోర్‌సెంటర్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ సమీపంలోని పది సెంట్లు స్థలాన్ని కూడా కొందరు ఆక్రమించేశారు. వాటికి సంబంధించి అన్ని దస్తావేజులు ఉన్నా అధికారం అండతో కొందరు ఆక్రమణలకు పాల్పడ్డారు. అడ్డువచ్చిన వారిపై కేసుల పేరుతో భయపెట్టారు. దీంతో ఆర్యవైశ్య సామాజిక నేతలు, స్థల యజమానుల్లో భయం పట్టుకుంది. భవిష్యత్‌లో అయినా ఇలాంటి అక్రమార్కులకు అండలేకుండా ఉంటేనే తమ ఆస్తులు కబ్జాకు గురికాకుండా రక్షణ కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు.

ఆస్తులకు భద్రత లేదు..



ఇప్పటిదాకా ఆస్తులు, వ్యాపారాల జోలికి ఎవరూ రాలేదు. ఎప్పుడూ లేని విధంగా ఈ ఐదేళ్లలో మా ఆస్తులు కబ్జాకు గురయ్యాయి. ఆస్తులకు భద్రత కల్పించాల్సిన అధికారులు కూడా అక్రమార్కులకు ఒత్తాసు పలికారు.

- కనిగిరి శ్రీను, పిడుగురాళ్ల

వెంటాడుతున్న భయం



గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు ఆస్తుల రక్షణపై కొత్త భయం వెంటాడుతుంది. స్థలాలను ఆక్రమించడం, రికార్డుల తారుమారు చేస్తున్న ఘట నలు కోకొల్లలు. ఈ పరిస్థితి చూస్తుంటే సొంత ఆస్తుల భద్ర తకు ఎవరికి వారే ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వస్తుంది.

- పాండురంగ శ్రీను, పిడుగురాళ్ల

కార్మిక.. సంక్షామం!

- కనీస మాత్రంగా భరోసా ఇవ్వని కార్మిక శాఖ
- తీవ్ర ఇబ్బందుల్లో నిర్మాణరంగ కార్మికులు
- కార్మికుల కష్టార్జితాన్ని కొల్లగొట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- రూ.15 కోట్ల విలువ చేసే క్లైములు పెండింగ్
- అయినప్పటికీ ప్రీమియం వసూళ్లు చేస్తున్న అధికారులు
- కరోనా సాయానికి మొండిచేయిచ్చి వంచించిన జగన్

రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం చూడాల్సిన కార్మిక శాఖ కార్మికులకు కనీసమాత్రంగా కూడా భరోసా ఇవ్వలేకపోతోంది. పని ప్రదేశంలో, నిత్య జీవితంలో కార్మికులు ఎదుర్కొనే చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేని దీనావస్థకు చేరింది. కార్మికుల న్యాయమైన కోర్కెలు, డిమాండ్లను కూడా పరిష్కరించలేనంతగా కార్మికశాఖ నిర్వీర్యమై పోయింది. ఇదంతా ఒక ఎత్తైతే కార్మికులు దాచుకున్న కష్టార్జితాన్ని కూడా దారి మళ్లించి కార్మికులకు తీరని అన్యాయం చేస్తోంది. దీంతో కార్మికులు ఆ శాఖపై విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.





గుంటూరు, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో 6 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. గత నాలుగేళ్లుగా పనులు లేక, బతుకుదెరువు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమల్లోకి తెచ్చిన నూతన ఇసుక విధానం వీరి పొట్ట గొట్టింది. ఫలితంగా ఇసుక కొరత, ఆకాశాన్నంటిన ఇసుక ధరలతో నిర్మాణాల వేగం తగ్గింది. దీంతో చాలామంది పనికోల్పోయారు. 2019 డిసెంబరులో రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తేవడంతో జిల్లావ్యాప్తంగా నిర్మాణాలు ఎక్కడివి అక్కడే ఆగిపోయాయి. ఫలితంగా లక్షలాదిమంది పనులు కోల్పోయారు. ఆ వెంటనే వచ్చిన కరోనా కార్మికులను కోలుకోలేనంతగా దెబ్బతీసింది. మూడు దశల్లో వచ్చిన కరోనా కారణంగా కార్మికులు 2022 వరకూ పనులు కోల్పోయారు. సమాజమంతా కరోనా కష్టాల నుంచి బయట పడినప్పటికీ నిర్మాణ కార్మికులను వీడలేదు. నిర్మాణాలకు అవసరమయ్యే ఇనుము, సిమెంటు, ఇసుక, కలప, రంగుల ధరలు ఆకాశాన్నంటడంతో జిల్లాలో ఎవరూ కొత్త నిర్మాణాల జోలికి పోలేదు. దీంతో గడిచిన మూడున్నరేళ్లుగా కార్మికులు తీవ్ర ఇబ్బందులతో సతమతమవుతున్నారు.

పథకాన్ని నీరుగార్చిన జగన్‌రెడ్డి

నిర్మాణరంగ కార్మికుల ఒత్తిడితో 2007 వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది. ఈ బోర్డు ద్వారా కార్మికుల దినసరి కూలీ ల్లోంచి కొంత మొత్తం తీసుకుని సంక్షేమ బోర్డులో జమ చేస్తారు. గుంటూరు జిల్లాలో ఉన్న 6 లక్షల మంది కార్మికులు దాదాపు రూ.90 కోట్లు ఈ బోర్డులో తమ కష్టార్జితాన్ని జమ చేశారు. కాగా రాజశేఖర్‌రెడ్డి కుమారుడైన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసింది. పదిహేనేళ్లుగా కార్మికులు తమ కష్టార్జితం నుంచి జమ చేసిన రూ.830 కోట్లను దారి మళ్లించింది. ఫలితంగా సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అంద వలసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ పూర్తిగాఆగి పోయాయి.

నాలుగేళ్లుగా క్లెయిమ్‌ల పెండింగ్

ఉమ్మడి గుంటూరు జిల్లాలో గడిచిన మూడున్నరేళ్లుగా కార్మికుల సంక్షేమానికి సంబంధించిన క్లైములు పెండింగులో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఎప్పటికప్పుడు పరిష్కరించి కార్మికులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని ఎప్పటికప్పుడు ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం వాటిని పరిష్కరించక పోవడంతో ఉమ్మడి జిల్లాలో 9 వేల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి తాలూకు కార్మికులకు రూ.15 కోట్ల పరిహారం అందాల్సి ఉంది. కానీ ఒక్కరికి కూడా పరి హారం అందలేదు. కాగా ప్రతి ఏటా కార్మికుల నుంచి రూ.12 చొప్పున అధికారులు ప్రీమియంను వసూలు చేయడం విశేషం.

కరోనా సాయానికి టోకరా

కరోనా కష్టకాలంలో తీవ్రంగా నష్టపోయిన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలన్న డిమాండ్ పెద్దఎత్తున వచ్చింది. ఒత్తిడి తీవ్రం కావడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కరోనా సాయం అందించాల ని కేంద్రం సూచించింది. ఆ మేరకు కేరళ, ఢిల్లీ సహా పలు రాష్ట్రాలు కార్మికులకు రూ.5 వేల చొప్పున పరిహారం అందించాయి. రాష్ట్రంలో కూడా కార్మికులు తమ సంక్షేమ నిధి నుంచి సాయం చేయాలని కోరారు. అయిన ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కార్మికు లకు కరోనా సాయం చేయలేదు.





వెల్లంపల్లి శివారులో తవ్వకాలు జరిగిన ప్రదేశం

సరస్వతి భూముల్లోనూ తవ్వకాలు

- సీఎం జగన్ భూములనూ వదలని వైసీపీ నేతలు
- అక్రమాలపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

మాచవరం, ఏప్రిల్ 27: వైసీపీ నేతలు ప్రభుత్వ, ప్రైవేటు భూములను వదలకుండా మట్టిని తవ్వి అమ్ముకుని జేబులు నింపుకుంటున్నారు. వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌కు చెందిన భూములను కూడా అక్రమార్కులు వదలడంలేదు. యథేచ్ఛగా మట్టి తవ్వి తరలిస్తున్నారు. మాచవరం మండలం చెన్నాయపాలెం సమీపంలో ముఖ్యమంత్రి జగన్ కుటుంబానికి చెందిన సరస్వతి భూములు విస్తారంగా ఉన్నాయి. ఈ భూముల్లో మట్టి తవ్వకాలతో వైసీపీ నేతలు జేబులు నింపుకుంటున్నారు. సరస్వతి పరిశ్రమ భూములు సీఎం జగన్ కుటుంబీకులకు చెందినవైనా కొందరు వైసీపీ నేతలు ఏ మాత్రం తగ్గడంలేదు. ఎవరి భూములైతే మాకేంటి అన్న చందంగా విచ్చలవిడిగా మట్టితవ్వకాలతో చెలరేగిపోతున్నారు. పులిచింతల ముంపు ప్రాంతాల్లో కూడా కొందరు వైసీపీ నేతలు ఎడాపెడా మట్టి తవ్వకాలను జరుపుతున్నారు. మట్టి మాఫియాకు అడ్డాగా పులిచింతల ముంపు భూములు మారాయి. ఈ భూముల్లో మట్టి సారవంతమైనది కావడంతో అక్రమ సంపాదనకు అవకాశంగా మలుచుకున్నారు. ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్ల యజమానులతో ఒప్పందం చేసుకుని రాత్రి వేళల్లో తవ్వకాలు చేస్తున్నారు. 10 నుంచి 15 ట్రాక్టర్లు తెప్పించుకుని రాత్రి 8 నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు తవ్వకాలు చేస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలపై అధికారులను ముందుగానే కలిసి వారికి మామూళ్లు సమర్పించి తమ జోలికి రాకుండా చేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతో అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపుపై ప్రజలు సమాచారం ఇచ్చినా అధికారులు పట్టించుకోవడంలేదు. గోవిందాపురం, వేమవరం, రేగులగడ్డ, వెల్లంపల్లి గ్రామాల్లోని పులిచింతల ప్రాజెక్టు ముంపు భూముల్లో మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులకు మట్టి తవ్వకాలు తెలిసినా చూసీచూడనట్లుగా ఉంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. జిల్లా అధికారుల నుంచి ఇటీవల పెద్దఎత్తున ఒత్తిడి రావడంతో మాచవరం పోలీసులు ఓ ఎక్స్‌కవేటర్‌ను, రెండు ట్రాక్టర్లను సీజ్‌చేసి ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అయితే రెవెన్యూ, మైనింగ్ అధికారులు మాత్రం తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ట్రాక్టర్‌కు రూ.400 నుంచి 500 వరకు, టిప్పర్‌కు రూ.వెయ్యి వరకు మట్టికి వసూలు చేస్తున్నారు.



చెన్నాయపాలెం సమీపంలోని సరస్వతి భూముల్లో మట్టితవ్వకాలు జరిపిన ప్రాంతం (పాత చిత్రం)



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకృష్ణదేవరాయలు, పక్కన బ్రహ్మారెడ్డి

పాస్టర్లకు గౌరవ వేతనం ఇస్తాం

● నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు

మాచర్లటౌన్, ఏప్రిల్ 27: అర్హులైన పాస్టర్లందరికీ గౌరవ వేతనం అందిస్తామని ఎన్డీఏ కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. శనివారం పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన పాస్టర్ల ఆత్మీయసమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు అనేక సమస్యలతో, ఇబ్బందులతో పాస్టర్ల వద్దకు వస్తారని, ఆసమయంలో వారికి మనో ధైర్యం కల్పించి సన్మార్గంలో నడిపేందుకు పాస్టర్లు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. పాస్టర్లలో అర్హులైనవారికి నివాస స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కూటమి అధికా రంలోకి రాగానే రాష్ట్రంలో పాస్టర్లపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రార్థనా మందిరాల ఆధునికీకరణకు, సమాధి తోటల ప్రహరీ, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య దర్శి పంగులూరి అంజయ్య, కొమెర దుర్గారావు, యెనుమల కేశవరెడ్డి, సీనియర్ నేత మల్లికార్జునరావు, పుల్లారావు, పాస్టర్లు ఆనందరావు, చంద్రపాల్, ఐజాక్, చంద్రయ్య, పాల్గొన్నారు.

టీడీపీలోకి మాజీ ఎమ్మెల్యే చీరాల

● నేడు చంద్రబాబు సమక్షంలో చేరిక



మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి

బాపట్ల, ఏప్రిల్ 27 : మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు చీరాల గోవర్ధనరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. శనివారం రెడ్డి సామాజిక వర్గ గ్రామాలలో తన అనుచరులతో కలిసి గోవర్ధనరెడ్డి పర్యటించారు. వైసీపీ పాలనలో ఎమ్మెల్యే కోన రఘుపతి పోకడలతో రెడ్డి సామాజికవర్గం అనేక ఇబ్బందులు పడిందని వివరించారు. ఇప్పటికే 75 శాతం రెడ్డి వర్గీయులు తెలుగు దేశంపార్టీకి అనుకూలంగా ఉన్నారని చెప్పారు. అందుకే ప్రతి గ్రామం నుంచి ప్రజలు తరలివచ్చి తెలుగుదేశం పార్టీకి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తు న్నారు ఆదివారం నెల్లూరులో జరిగే టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం సభలో తాను టీడీపీలో చేరుతున్నట్లు చీరాల గోవర్ధనరెడ్డి తెలిపారు. ఆయనతో పాటు సీనియర్ న్యాయవాది కళ్ళం హరినాధరెడ్డి, మాజీ కౌన్సిలర్ భోగిరెడ్డి రమేష్‌రెడ్డి, బేతపూడి గ్రామానికి చెందిన మాజీ నాయకులంతా టీడీపీలో చేరనున్నారు. ఇందుకుగాను ముందుగానే నియోజక వర్గ పరిధిలోని గ్రామాల ప్రజలకు, తన అనుచరవర్గానికి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

గిరిజన సంక్షేమానికి కృషి

● ఏడాదిలో వరికపూడిశెల పూర్తిచేస్తాం
● మాచర్లకు వంద పడకల ఆసుపత్రి తీసుకొస్తాం
● నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు





సమావేశంలో మాట్లాడుతున్న లావు శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డి, అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు

మాచర్లటౌన్, ఏప్రిల్ 27: కూటమి అధికారంలోకి రాగానే గిరిజన సంక్షేమానికి కృషి చేస్తామని కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణ శివారులోని కొత్తపల్లి జంక్షన్లో శనివారం జరిగిన గిరిజనుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్టీలకు నిలిచిపోయిన 16 పథకాలను అమలు చేస్తామన్నారు. ఇక్కడి ప్రజలు అధికంగా తాగునీటి సమస్యను నాదృష్టికి తెచ్చారన్నారు. జలజీవన్‌మిషన్ కింద మాచర్ల నియోజకవర్గంకు సంబంధించి ఇంటింటికి కుళాయి కింద రూ.50 కోట్లు తెచ్చుకోగలిగామన్నారు. డబ్బులున్నా పనిచేసే కాంట్రాక్ట్ ముందుకు రావడం లేదన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ కోసం 60 ఏళ్ల చాలామంది పోరాటం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు కోసం ఒక్కరూ ప్రయత్నం చేయకుండా శంకుస్థాపనలతో కాలయాపన చేశారన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి వెల్డ్‌లైఫ్, కేంద్రం నుంచి అన్ని అనుమతులు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు కేటాయించడమే మిగిలిందన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడం కష్టమైంది కాదనేది తన బావన అన్నారు. రానున్న యేడాదిలో ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్రీయ విద్యాలయంను ఇక్కడ ఏర్పాటు చేసేలా అనుమతులు తీసుకొచ్చానన్నారు. మాచర్ల - నడికుడి, మాచర్ల - శ్రీశైలం కేంద్ర రహదారులు మార్చుకోగలిగామన్నారు. పూర్తిస్థాయిలో కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామన్నారు. పిడుగురాళ్లలో మెడికల్ కళాశాల స్థాపించుకోగలిగామన్నారు. మాచర్లలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామన్నారు.

ఎమ్మెల్యే పీఆర్కే గిరిజన ద్రోహి: బ్రహ్మారెడ్డి

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గిరిజన ద్రోహి అని కూటమి మాచర్ల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వద్ద 200 ఎకరాల భూములను బెదిరించి స్వాధీనం చేసుకున్నారన్నారు. మాటలు చక్కగా చెబుతాడు.. అబద్ధాన్ని నిజంలా నమ్మిస్తారు.. ఎవరి భుజం చేయి వస్తే అతని పని అయిపోయినట్లే.. అని వ్యంగంగా అన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే బడుగు, బలహీనులకు రాజ్యాధికారం దక్కిందన్నారు.చంద్రబాబునాయుడు 200 ఇంజనీరింగ్ కళాశాలలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. టీడీపీ అంటే అభివృద్ధి.. వైసీపీ అంటే అరా చకం.. అరాచకం ఉన్న చోట అభివృద్ధి ఉండదని జగన్ స్పష్టం చేశారన్నారు. కంపెనీలు పారిపోతున్నాయన్నారు. గిరిజనుల కోసం ఆది నుంచి నిలబడింది టీడీపీనే అన్నారు.

ఓటమి భయంలో పిన్నెల్లి సోదరులు

మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రకటించిన రోజునే పీఆర్కే ఓటమి ఖరారైందని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారునాయక్ అన్నారు. బ్రహ్మారెడ్డికి నియోజకవర్గంలో పెరుగుతున్న ఆదరణతో పిన్నెల్లి సోదరులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. గిరిజనుల ఆస్తులు కాజేసిన వారు టీడీపీ అధికారంలోకి వస్తే ఎటు పారిపోతారో అంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో గిరిజనులపై దాడులు పెరిగిపోయాయన్నారు. గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. ఇప్పటికీ పిచ్చయ్యబావి తండాకు రోడ్డు సదుపాయం లేదన్నారు. నాగార్జున సాగర్ సమీపంలో ఉన్న గిరిజన తండాలకు తాగునీరు లేదన్నారు. కూటమి అధికారంలోకి రాగానే రద్దు చేసిన సంక్షేమ పథకాలన్ని కొనసాగుతాయన్నారు.

కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి మొగిలి కల్లయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రమావత్ బాలాజీ నాయక్, పార్లమెంట్ అధ్యక్షుడు వి కోటానాయక్, రావెళ్ల కొండలు, వజ్రం నాయక్, రాంసింగ్, పాండు నాయక్, బాణావత్ వెంకటేశ్వర్లునాయక్, సీతానాయక్, గూండ్లా నాయక్, శ్రీను నాయక్, రెడ్యానాయక్, కళ్లెం రామాంజిరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, కుర్రి శివారెడ్డి, వీరాస్వామి, దుర్గారావు, కంభంపాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గల్లా మాధవి ఆధ్వర్యంలో భారీగా చేరికలు

● పార్టీలోకి ఆహ్వానించిన లోకేశ్



టీడీపీలో చేరినవారితో నారా లోకేశ్, గల్లా మాధవి

గుంటూరు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో చేరికల పరంపర కొనసాగుతూ వుంది. తాజాగా శనివారం పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా మాధవి ఆధ్వర్యంలో, యువనేత నారా లోకేశ్ సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. ఉండవల్లిలోని ఆయన నివాసంలో వారికి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పార్టీలోకి కొత్తగా వస్తున్న నేతలు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషిచేయాలని, వారందరికీ అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో 19వ డివిజన్ కార్పొరేటర్ తేలుకుట్ల హనుమా యమ్మ, 23వ డివిజన్ కార్పొరేటర్ సాదు ఉమామహేశ్వరి, వైసీపీ మైనారిటీ విభాగం జిల్లా నాయకులు ఎస్‌కే మహబూబ్ బాషా, ఎస్‌కే బాషా, తుమ్మల నాగేశ్వరావు, సాదు రాజేష్, తేలుకుట్ల యోగేశ్వరరావు, సమీర్ బాషా, అరవింద్, ఫిరోజ్ (బడు), శ్రీరాములు, మణికంఠారెడ్డి, సిరా నాగతేజ, అజీజ్, ఒంగోలు శ్రీను, మహమ్మద్ దాదా కరీమ్, వెంకటేశ్వర్లు, తుమ్మల నాగేశ్వరరావు, షేక్ సుభాని, సుబ్బారెడ్డి, షేక్ రసూల్, అడకా వెంకట్రావు తదితరులు ఉన్నారు.

జగన్ పాలనలో యువత భవిష్యత్ అంధకారం

● చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 27: రాష్ట్రంలో మరోసారి జగన్‌రెడ్డివస్తే యువత భవిష్యత్ అంధకారం అవుతుందని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విద్యార్థులు,యువత నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల మోసానికి యువత బలైపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఎన్నికల్లో యువత కూటమి వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. దేశ, విదేశాల్లో ఉన్న యువత మొత్తం చంద్రబాబు చూపించిన భవిష్యత్‌కు గాను కృతజ్ఞతలు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ప్రత్యేకంగా ముస్లిం మైనార్టీల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, దానిని ఎవ్వరూ నమ్మవద్దని కోరారు. మైనార్టీలు ఒక్కరు కూడా వైసీపీకి ఓటు వేయకూడదన్నారు. తమ ప్రభుత్వం రాగానే యువ పారిశ్రామిక వేత్తలకు పది లక్షల ఆర్థిక సాయం, ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చే వరకు నెలకు రూ 3వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. శాసన సభకు తనను, పార్లమెంట్‌కు లావు శ్రీ కృష్ణ దేవరాయలను సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజక వర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, బీజేపీ కన్వీనర్ జయ రామిరెడ్డి, ప్రత్తిపాటి శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క రూపాయి అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తాం

● గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని



పార్టీలో చేరినవారితో పెమ్మసాని, నసీర్

గుంటూరు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఒక్క రూపాయి అవినీతి లేకుండా గుంటూరును అభివృద్ధి చేస్తామని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 6, 57 డివిజన్లకు చెందిన సుమారు 350 మంది వైసీపీ కార్యకర్తలు శనివారం టీడీపీలో చేరారు. వారికి పెమ్మసాని చంద్రశేఖర్ పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గుంటూరు పేరును దేశం మొత్తం వినపడేలా చేస్తానన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయిన వైసీపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. రాష్ట్ర చరిత్రలో చెట్లు నరికిన నాయకుడు ఎవరైనా ఉంటే అది జగనేనని అన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక రెండు సెంట్లలో ఇళ్ల నిర్మాణం లేదా టిడ్కో ఇళ్ల అందజేత ద్వారా పేదలకు నివాస సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నిరుద్యోగ సమస్యను తరిమికొట్టే విధంగా పరిశ్రమలు తెస్తామని, ఇంటి నుంచి బయటకు రాలేని మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు తూర్పు అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ వైసీపీకి ఐదేళ్ళుగా క్రియాశీలకంగా పనిచేసిన నాయకులు కూడా ఆ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తున్నారని, అందువల్లే టీడీపీలో చేరుతున్నారని వివరించారు. స్థానిక ప్రజలకు రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. టీడీపీ నాయకులు భరత్ రెడ్డి, కార్పొరేటర్ పోతురాజు సమత ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నంబూరు సుభాని, రావి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



నందివెలుగులో ప్రసంగిస్తున్న అంబటి తిరుపతి రాయుడు

మంత్రులను కూడా దగ్గరకు రానివ్వడు

● ఇక ప్రజలకు ఏం చేస్తాడు .. మాజీ క్రికెటర్ తిరుపతిరాయుడు

తెనాలి రూరల్, ఏప్రిల్ 27: రాష్ట్ర ప్రజల పరిస్థితులు తెలిపేందుకు వచ్చే మంత్రులను కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దగ్గరకు రానివ్వడు.. ప్రతిపక్షాలపై మాత్రం విరుచుకుపడతాడు.. రైతులు పంటలు దెబ్బతిని ప్రభుత్వ పరామర్శకు చూస్తుంటే కనీసం పట్టించుకోడు.. ఇలాంటి సీఎం ప్రజల కష్టాలు ఏం తీర్చుతాడంటూ మాజీ క్రికెటర్, జనసేన నాయకుడు అంబటి తిరుపతి రాయుడు విమర్శించారు. జనసేన తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబటి తిరుపతిరాయుడు శనివారం తెనాలి మండలం నందివెలుగులో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పవర్ కోసం రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకోసం.. వారికి మంచి జరగాలన్న పట్టుదలతో రాజకీయాల్లో వచ్చారన్నారు. జగన్ ప్రభుత్వం తిరిగి అధికారం చేపడితే రాష్ట్రం అధోగతిపాలై ప్రజలు అన్ని విధాలుగా నష్టపోక తప్పదన్నారు. విజనరీ కలిగిన నాయకుడు చంద్రబాబునాయుడు, ప్రజల కోసం పనిచేసే పవన్‌కల్యాణ్, దేశం కోసం పాటుబడే నరేంద్రమోడీలను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. తొలుత ఆయన అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ముఖ్యమంత్రి జగన్ కాపు ద్రోహి

●జనసేన ఉమ్మడి గుంటూరుజిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

దుర్గి, ఏప్రిల్ 27: కాపు ద్రోహి జగన్ అని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన దుర్గిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ మేనిఫెస్టో విడుదల చేసిన జగన్ గతంలో ఎన్నికల హామీలు 99 శాతం చేశానని ప్రగల్భాలు పలుకుతున్నారని, కనీసం ఒక్క శాతం కూడా చేయలేదన్నారు. కావాలనే ఓడిపోయే సీట్లలో కాపులను అభ్యర్థులుగా ప్రకటించారన్నారు. జనసేన అధినేత పవన్‌ను ఓడించడమే ధ్యేయంగా వేలకోట్లు డబ్బు, మద్యం ఏరులై పారుతుందన్నారు. పిఠాపురంలో పవన్‌కల్యాణ్ లక్ష మెజార్టీ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నక్షత్రపు ప్రసాద్, బూసా రామాంజినేయులు, పులి హరి, రుద్రాల రవి, కొప్పుల వెంకటరమణ, బీమా అమరయ్య, నూరె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హౌస్ ట్యాక్స్ డిమాండ్ ఇవ్వొద్దు

● సచివాలయ ఉద్యోగులకు అధికార పార్టీనేత హుకుం జారీ ?

పిడుగురాళ్ల, ఏప్రిల్ 27: పట్టణంలోని గృహ యజమానులు, వ్యాపారస్తులు ప్రతి ఏడాది మార్చితో ఆర్థిక సంవత్సరం పూర్తయిన తరువాత కొత్త పన్ను విధానం అమలులోకి వస్తుంది. మార్చి వరకు వున్న ఇంటిపన్నుతో కలిపి 15 శాతం పెంపుతో కొత్త డిమాండ్ నోటీసులు గృహయజమానులకు, వ్యాపార సముదాయాలకు ఇచ్చి ఏడాది ముందుగా టాక్స్ కట్టినట్లైతే 5 శాతం రిబేట్ ప్రభుత్వం కల్పిస్తుందంటూ ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరల పెంపు, విద్యుత్ చార్జీల పెంపు, ప్రభుత్వంపై వున్న వ్యతిరే కత వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. దీంతో ఏప్రిల్ నెలలో ఇంటి యజమా నులకు ఇచ్చే టాక్స్, డిమాండ్ నోటీసులను పంపిణీ చేయవద్దని, అలా చేస్తే 15 శాతం పెంపుతో వ్యతిరేకత పెరుగుతుందంటూ అధికార పార్టీ నేతలు సచివా లయ ఉద్యోగులతో ట్యాక్స్ డిమాండ్ నోటీసులను ఇంటింటికి పంపిణీ చేయొద్దని చెబుతున్నారు. పట్టణంలోని సుమారు 15 వేలకు పైగా గృహాలకు ఈ నెలలో ఇవ్వాల్సిన డిమాండ్ నోటీసులను సచివాలయ ఉద్యోగులు పక్కన పడేయడంపై గృహయజమానులు మండిపడుతున్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న అన్నా నందకిశోర్ తదితరులు

సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో

శ్రీమేధ విద్యార్థికి ప్రథమ ర్యాంకు

గుంటూరు(విద్య),ఏప్రిల్ 26: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధా విద్యార్థి జాతీయస్థాయిలో ర్యాంకు వచ్చినట్లు సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థి అన్నా సాయి వెంకట దీరజ్ జాతీయస్థాయిలో 340 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థికి సుల్తాన్ చాంద్ మెమోరియల్ బుక్ ప్రైజ్‌తో పాటు ర్యాంకు సర్టిఫికెట్‌ను ఐసీఏఐ ఆధ్వర్యంలో మే 23న జరిగే కాన్వోకేషన్‌లో అందుకోనున్నట్లు తెలిపారు. తమ సంస్థ అందించే ఇంటర్ ఎంఈసీ కాయిన్ ప్రోగ్రామ్ ద్వారా ఏక కాలంలో సీఏ, సీఎంఏ ఫౌండేషన్‌కోచింగ్ పొందిన ఈవిద్యార్థి ఇంటర్‌లో 979 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని చైర్మన్ అన్నా నందకిషోర్, డైరెక్టర్‌శ్రీలక్ష్మీ తదితరులు అభినందించారు.

ఒక్క ఛాన్స్‌తో అందరిని ముంచాడు

● 1594 వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



వెంకటపాలెం ధర్నాశిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, ఏప్రిల్ 27: ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను సీఎం జగన్‌రెడ్డి ముంచేశాడని రాజధాని నిర్మాణానికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు ఆరోపించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ మూడు రాజధానులకు వ్యతిరేకంగా రైతులు, మహిళలు, రైతు కూలీలు ధర్నా శిబిరాలు, ఇళ్లవద్ద చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు శనివారం నాటికి 1594వ రోజుకుచేరుకున్నాయి ఈ సందర్భంగా రైతు పలువురు రైతులు వారు మట్లాడుతూ.. అమరావతిని విస్మరించి మూడు రాజధానులని రాష్ట్రాన్ని అధోగతి పట్టించిన జగన్‌కు రెండో ఛాన్స్ లేదన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొసాగాయి.

బావిలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

పెదకూరపాడు, ఏప్రిల్ 27: ఆట లాడుకొనేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు బావిలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందిన ఘటన మండలంలోని కన్నెగండ్ల గ్రామంలో శనివారం జరిగింది. పెదకూరపాడుకు చెందిన పమిడిపల్లి చిన వెంకటేశ్వర్లు, నరసమ్మ దంపతుల ప్రథమ కుమారుడు వేణుగోపాల్(13) వారి అమ్మమ్మ గ్రామమైన కన్నెగండ్లలో మేనమామ బత్తుల ప్రకాష్ ఇంటి వద్ద తల్లి నరసమ్మతో ఉంటున్నారు. సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామానికి చెందిన బొల్లెద్దుల క్రీస్తుబాబు,జమీమ దంపతుల ఇద్దరు కుమారులు ధనుస్సు,ప్రశాంత్ వేసవి సెలవులని మేనమామ ఇంటికి వచ్చారు. ఇంటికి సమీపంలో పంట నీటికోసం తీసిన నీటిబావిలో ప్రమాదవశాత్తు ఆముగ్గురు పడ్డారు. సమీపంలో పొక్లెయినర్‌తో పనిచేస్తున్న షేక్‌బాషాకు గేదెల కాపరులు చెప్పటంతో బావిలోకి దూకి ప్రశాంత్‌ను బయటకు తీసుకు వచ్చారు. ఈ సంఘటనలో వేణుగోపాల్, ధనుస్సులు మృతి చెందారు. ధనుస్సు మృతదేహాన్ని సత్తెనపల్లి మండలంలోని అబ్బూరికి తీసుకువెళ్ళగా వేణుగోపాల్ మృతదేహాన్ని పెదకూరపాడుకు తీసుకు వచ్చారు. చిన్నారులు మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	138, 147,158
చికెన్ విత్ స్కిన్	264.00
చికెన్ స్కిన్ లెస్	274.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు


ముటుకూరు ఎన్నికల ప్రచారంలో శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డి

ప్రతి గ్రామానికి తాగు, సాగునీరు అందిస్తాం

● నరసరావుపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు

దుర్గి,ఏప్రిల్ 27: : కూటమి అధికారంలోకి రాగానే పల్నాడులోని ప్రతి గ్రామంలో తాగు,సాగునీరు అందిస్తామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండలం లోని ముటుకూరులో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన కూటమి మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ తాను మాటల మనిషిని కాదని, చేతల మనిషినని అన్నారు. ప్రజలకు అండగా ఉండేందుకు బ్రహ్మారెడ్డి కూడా ఉన్నారన్నారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫేస్టో విడ్డూరంగా ఉందన్నారు. గత ఎన్నికల హామీలు 99 శాతం పూర్తి చేశానని చెప్పటం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తోటకూర శ్రీనివాసరావు, లింగా పుల్లయ్య, దొండపాటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


మైనారిటీ నేతలతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం : శ్రీకృష్ణదేవరాయలు

పిడుగురాళ్ల: కూటమి ప్రభుత్వం ఏర్పడి, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శనివారం పిడుగురాళ్ల మండలంలోని పెదఅగ్రహారం, చెన్నాయపాలెం గ్రామాలలో ఆయన పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సదర్భంగా లావు మాట్లాడుతూ త్వరలో జరుగనున్న ఎన్నికలలో ప్రతి గ్రామంలోనూ టీడీపీ ఆధిక్యత సాధిస్తేనే ప్రభుత్వ పథకాలు అందరికీ అందేందుకు వీలుపడుతుందన్నారు. ప్రతిఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గండికోట వెంకటేశ్వర్లు, అత్తోల రామనరసింహారావు, బండారు శ్రీను, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న యరపతినేని


సైకో జగన్‌ను ఇంటికి తరమండి..

● ఎన్నికల ప్రచారంలో యరపతినేని

గురజాలటౌన్, ఏప్రిల్ 27: రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సైకో జగన్‌ను ఇంటికి తరిమేందుకు ప్రజలందరూ ఏకం కావాలని గురజాల అసెంబ్లీ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని సమాధానంపేట, గొట్టిముక్కల, దైద, తేలుకుట్ల గ్రామాల్లో శనివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యరపతినేని మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కాసు మహేష్‌రెడ్డి నాన్ లోకల్.. యరపతినేని పక్కా లోకల్ అని అన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తు, గురజాల అభివృద్ధికి సంబందించినవని, అన్నారు. ఐదేళ్ల సైకో ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దె దింపాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక గురజాల నియోజకవర్గంలో ఎంతోమంది ప్రాణాలు బలితీసుకున్నారన్నారు. హత్యా రాజకీయాలు, ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాసు మహేష్‌రెడ్డి అహంకార పాలనలో పల్నాడు ప్రజలు అవమానిస్తున్నారన్నారు. ఈ ఎన్నికలు కాసు మహేష్‌రెడ్డి అహంకారానికి.. గురజాల ఆత్మ గౌరవానికి జరుగుతున్నాయన్నారు. వైసీపీ మేనిఫేస్టోలో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో సమాధానంపేట, గొట్టిముక్కల, దైద, తేలుకుట్ల గ్రామ పంచాయతీల పరిధిలో రూ. 58 కోట్లు ఖర్చు చేశామన్నారు. దైదలో వాగుపై వంతెన, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి అభివృద్ధి పనులకు రూ. 30.37 కోట్లు ఖర్చు చేశామన్నారు. గొట్టిముక్కలలో రూ. 9.83 కోట్లు, తేలుకుట్లలో రూ. 15 కోట్లు, సమాధానంపేటలో రూ. 3 కోట్ల మేరకు అభివృద్ధి పనులు చేశామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగితే వైసీపీ హయాంలో అరాచకాలు జరిగాయన్నారు. ఆ నాలుగు గ్రామాల్లో వైసీపీ ఒక్క అభివృద్ధి అయినా చేసిందా అని ప్రశ్నించారు. దైదలో సహజ వనరులు అక్రమంగా దోచుకుంటూ మట్టిమాఫియాకు తెరదీశారని, గ్రామాలాభివృద్ధి గాలికి వదిలేసి ఎర్రమట్టిని నిబంధనలకు విరుద్ధంగా తవ్వుకొని కోట్ల రూపాయలు దోచుకున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులమైన తనను, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలను గెలిపించాలన్నారు. అలాగే తేలుకుట్లలో యాదవ సామాజిక వర్గానికి చెందిన పది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. యరపతినేని వీరికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

మాచవరం, ఏప్రిల్ 27: తెలంగాణ రాష్ట్రం నుండి అక్రమంగా తరలిస్తున్న 313 మద్యం సీసాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. మాచవరం ఎస్ఐ అమీనుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి సురేష్ తెలంగాణ నుండి మద్యం వస్తుందన్న విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో వెల్లంపల్లి కృష్ణానది అటవీ ప్రాంతంలో దాడులు చేశారు. అటవీ ప్రాంతంలో రాళ్లగుట్టలో దాచివున్న 313 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని మాచవరం పోలీసులకు అప్పగించారు. చెన్నాయపాలెం గ్రామానికి చెందిన సెఫావత్ నరసింహానాయక్ అధికారులకు చిక్కకుండా ద్విచక్ర వాహనంపై పారిపోయినట్లు తెలిపారు. మాచవరం ఎస్ఐ అమీనుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్పీ బిందుమాధవ్

సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమేరాల ఏర్పాటు

● పల్నాడుజిల్లా ఎస్పీ బిందుమాధవ్

ముప్పాళ్ళ, ఏప్రిల్ 27: ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేశామని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన దమ్మాలపాడు, తొండపి, రుద్రవరం, మాదల, పలుదేవర్ల పాడు, నార్నెపాడు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల్లో శనివారం ఎస్పీ పర్యటించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలనీ. గ్రామాలలో ఎవరు ప్రచారం చేసుకున్నా సోదరబావంతో మెలగాలని అన్నారు. అల్లర్లకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ వెంట ఎస్ఐ హజరతయ్య ఉన్నారు.

వాహనాలపై పార్టీల స్టిక్కర్లు అంటిస్తే కేసు

మాచవరం,ఏప్రిల్ 27: వాహనదారుపై పార్టీల స్టిక్కర్లు అంటించి ఉంటే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ అమీనుద్దీన్ తెలిపారు. ఎన్నికలు అయిపోయేంత వరకు ఎవరూ వారి వాహనాలపై పార్టీల స్టిక్కర్లు లేకుండా జాగ్రత్త వహించాలని ఎస్ఐ సూచించారు.


చెప్పులు కుడుతూ..


హెయిర్ కటింగ్ చేస్తూ..

భాష్యం ప్రవీణ్ 'గుడ్‌మార్నింగ్ క్రోసూరు..'

పెదకూరపాడు టీడీపీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ 'గుడ్‌మార్నింగ్ క్రోసూరు' కార్యక్రమంలో భాగంగా శనివారం క్రోసూరు ప్రధాన వీధుల్లో పర్యటించారు. చిరు వ్యాపారులను పలుకరిస్తూ వారితో మమేకమై యోగ క్షేమాలను, వ్యాపార స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయంగా వారి వృత్తులు చేపట్టి వారిలో ఒకరిలా కలసిపోయారు. చిరు వ్యాపారుల జీవితాలు మారాలంటే చంద్రబాబు సీఎం కావాలని, సైకిల్‌గుర్తుపై ఓటువేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని భాష్యం ప్రవీణ్ ఓటర్లను అభ్యర్థించారు. - క్రోసూరు


హోటల్లో అట్టు పోస్తూ..


చికెన్ కొడుతూ..

వైసీపీ నేతలకు ఓటు అడిగే హక్కులేదు

● గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని, బీసీ నేత కేసన

పిడుగురాళ్ల, ఏప్రిల్ 27: రాజకీయాల్లో నైతిక విలువలు లేని వైసీపీ నేతలకు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలను ఓటు అడిగే హక్కులేదని గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావుతో కలసి పిడుగురాళ్ల పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. యరపతినేని మాట్లాడుతూ తల్లిని, చెల్లిని గౌరవించలేని జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇంకేమి విలువ ఇస్తాడని అన్నారు. వైసీపీ పాలనలో బీసీలు అణచివేతకు గురయ్యారని, కూలీ డబ్బులు అడిగిన మణికంఠను హత్యచేయడంతో పాటు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ధనదాహానికి 8 మంది చిన్నారులు అక్రమ మైనింగ్‌కు బలయ్యారన్నారు. మరో 11 మంది టీడీపీ నేతలను పొట్టన పెట్టుకోవడమే కాకుండా పిన్నెల్లి, తురకపాలెం, తుమ్మలచెరువు గ్రామాల్లో మరెందరో మైనార్టీలపై దాడులు చేశారన్నారు. బీసీలకు తీరని అన్యాయం చేస్తూ వారిని ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. వైసీపీలో బీసీ ఎమ్మెల్సీలుగా ఉన్న జంగా కృష్ణమూర్తికి, చంద్రగిరి ఏసురత్నంకు చివరికి అవమానమే మిగిలిందన్నారు. దీన్ని సహించలేకే జంగా టీడీపీలో చేరారన్నారు. కేసన శంకరరావు మాట్లాడుతూ విజనరీ నేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వైసీపీపాలనలో బలహీన వర్గాలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసులకు ఒడిగట్టిన వైసీపీ నేతలు మైనింగ్, మద్యం మాఫియాలతో కోట్లకు పడగలెత్తా రన్నారు. గురజాల అభివృద్ధి యరపతినేనిని గెలిపించుకోవడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో బీసీలంతా టీడీపీకి వెన్నుదన్నుగా ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో జడ్పీటీసీ వెంకటకోటయ్య, బీసీ సంక్షేమసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తన్నీరు అంజనేయులు, తురకా వీరస్వామి, అక్కినపల్లి బాలయ్య, కుమ్మర క్రాంతికుమార్ యాదవ్, బాదుగున్నల శ్రీనివాసరావు, యామా మురళీ, కొక్కెర కొండలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు, కేసన శంకరరావు

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

పిడుగురాళ్ల : గురజాల నియోజకవర్గంలో టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతూనే వున్నాయి. శనివారం దాచేపల్లి మండలం, తంగెడ గ్రామానికి చెందిన ఎస్సీ మాల, మాదిగ, దేవాంగ సామాజికవర్గాలకు చెందిన 30కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరగా యరపతినేని శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూషణం చెన్నయ్య, బీరవల్లి భారతిరెడ్డి, చింతపల్లి హసన్ అహ్మద్, తుమ్మల ఆదినారాయణ మరికొందరు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 10వ వార్డుకు చెందిన ముస్లింలు 30 కుటుంబాలు టీడీపీలో చేరారు. మాచవరం మండలం వేమవరం గ్రామంలోని ఎస్సీ సామాజికవర్గానికి చెందిన 15 కుటుంబాలు టీడీపీలో చేరాయి.

ప్రాణం పోయినా పసుపు జెండాను వీడను ..

రెంటచింతల : 'నేను, బ్రహ్మారెడ్డి కలిసి కట్టుగా పనిచేస్తాం.. ఈ 14 రోజులు బాగా కష్టపడండి. తర్వాత సీఎం బాబు కాగానే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని యరపతినేని అన్నారు. శనివారం మిట్టగుడిపాడు గ్రామంలో టీడీపీ నేతలు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి యరపతినేని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు. యరపతినేని మాట్లాడుతూ.. 2006 జూన్ 9న గురజాల టీడీపీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరై తిరిగి వెళ్తున్న సర్పంచ్ గొట్టం రామకోటిరెడ్డి, బోయ వెంకటరెడ్డిలను దారుణంగా హత్య చేశారని చెమర్చిన కళ్లతో యరపతినేని గుర్తు చేసుకున్నారు. ఎంపీ లావు, బ్రహ్మారెడ్డి, తనను మంచి మెజార్టీతో గెలిపించడానికి కృషిచేయాలని, తమ విజయా నికి కష్టపడ్డ వారందరినీ ప్రత్యేకంగా గుర్తు పెట్టుకుంటామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సుమంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గొట్టం గురవారెడ్డి, పెద నాసరరెడ్డి, చిన లక్ష్మయ్య, మొహిద్దీన్ సాహెబ్,శ్రీనివాసరావు, ప్రభురాజ్ యాదవ్, చేర్రెడ్డి కృష్ణారెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాజ్‌కుమార్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వారితో యరపతినేని శ్రీనివాసరావు

సంక్షేమం ముసుగులో దోపిడీ

● దేశంలో అధిక ధనవంతుడు కావాలన్నదే జగన్ లక్ష్యం

● చేజర్ల ఎన్నికల ప్రచార సభలో కన్నా

ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజల పై మోయలేని పన్నుల భారాన్ని మోపిందని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని చేజర్ల గ్రామంలో సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కన్నా మాట్లాడుతూ పోలవరాన్ని పూర్తి చేయటం, గోదావరి, పెన్నానదులను అనుసంధానం చేసి రైతులకు సాగు నీటిని అందజేస్తామన్నారు. చేజర్లలో పేతరాజు చెరువు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేయిస్తామన్నారు. రెడ్డిగూడెం, ఎర్రబాలెం వద్ద గోదావరి - పెన్నా నదుల అనుసందాన పనులు టీడీపీ హయాంలో ప్రారంభించామన్నారు. రెడ్డిగూడెం, ఎర్రబాలెం వద్ద మెటీరియల్‌ను దింపారని, ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. చేజర్ల గ్రామాభివృద్ధికి టీడీపీ నేత అట్లూరి మస్తాన్‌రెడ్డి కృషి చేశారన్నారు. పేదలకు ఇంటి స్థలాలు, రైతులకు బోరు బావులు, విద్యుత్ సర్వీసులు అందజేసి రైతాంగానికి తోడ్పడ్డారన్నారు. అభివృద్ధి, సంక్షేమం టీడీపీకే సాధ్యమని కన్నా అన్నారు. ఈ ప్రాంతంలో అంతర్గత రహదారుల నిర్మాణం వైసీపీ ప్రభుత్వం చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక సంపన్నుడు కావాలన్నదే జగన్ లక్ష్యమన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు విప్పర్ల గ్రామం వరకు వెళ్ళి కన్నాకు ఘన స్వాగతం పలికారు. బాణ సంచా పేలుళ్ళతో, మంగళ హాజరతులతో ప్రజలు నీరాజనం పలికారు. గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య, టీడీపీ మహిళా నేత అట్లూరి శాంతి, మాజీ ఎంపీటీసీ అట్లూరి పుల్లమ్మ, సింగరాజు సాయికృష్ణ, జెడ్పీటీసీ జూనెబోయిన హరీష్, ఉన్నం వెంకట సుబ్బయ్య, కాసా వెంకటరావు, అట్లూరి సైదులరెడ్డి, నాదెండ్ల సత్యనారాయణ, అట్లూరి కృష్ణారెడ్డి, కట్టా శంకరరావు, అనుమోలు శ్రీనివాసరావు, బాజీ, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి భరోసా ..

● వైసీపీ మూక దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స

● పరామర్శించిన టీడీపీ నేతలు

ముప్పాళ్ళ ఏప్రిల్ 27: మండలంలోని చాగంటి వారిపాలెంలో శుక్రవారం కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారంలో ఎస్టీకాలనీకి చెందిన ఉసర్తి రామాంజనేప్రసాద్ అనే యువకుడు పాల్గొన్నాడు. దీంతో కోపోద్రిక్తులైన ఆదే గ్రామంలోని వైసీపీకి చెందిన శ్రీనివాసు, ఆంజనేయులు, తిరుపతయ్య అనే ముగ్గురు రామాంజనేయ ప్రసాద్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరచటంతో బాధితుడు గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సోదరుడు బ్రిజేష్‌లు ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రామాంజనేయ ప్రసాద్‌పై దాడి హేయం..

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడనే కారణంతో చాగంటివారిపాలెం ఎస్టీకాలనీకి యువకుడు ఉసర్తి రామాంజనేప్రసాద్‌పై వైసీపీ శ్రేణులు దాడిచేయటం హేయమైన చర్య అని టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు అన్నారు. ఈఘటనలో నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

బ్రహ్మారెడ్డిని గెలిపించండి

దుర్గి, ఏప్రిల్ 27: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి శోభారాణి కోరారు. శనివారం మండల కేంద్రమైన దుర్గిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ 6 పథకాలను వివరించారు.

కారంపూడి : నియోజకవర్గంలోని ప్రతి దర్గీకి అండగా ఉంటామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తామని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి అన్నారు. శనివారం పట్టణంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆమె వెంట టైలర్స్ అసోసియేసన్ అధ్యక్షుడు బొంకూరి పవన్‌కుమార్, రాజధాని టైలర్స్ శ్రీనివాసరావు ఉన్నారు.

నేడు చెన్నుని రథోత్సవం

మాచర్ల రూరల్, ఏప్రిల్ 27: మాచర్ల పట్టణంలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ రథోత్సవానికి తెలుగు రాష్ట్రాలనుంచి వేలాదిగా ప్రజలు తరలిరానున్నారు. భక్తులకు ఏ ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో సాంబశివరావలు చర్యలు తీసుకున్నారు. పట్టణ సీఐ శరత్ బాబు ఆధ్వర్యాన ప్రత్యేక బందోబస్తు నిర్వహించనున్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

● పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్

క్రోసూరు, ఏప్రిల్ 27: వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైందని, మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని పెదకూర పాడు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి బాష్యంప్రవీణ్ అన్నారు. శనివారం ఆయన క్రోసూరులో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమికి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. ఒక్క చాన్స్ అని పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి తమను అన్ని విధాలా వచించాడని, మోసం చేశాడని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఐదేళ్లలో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని, అన్ని విధాలుగా దోపిడీ, దౌర్జన్యాలకు ప్రజలు గురయ్యారన్నారు. నవరత్నాల పేరుతో నవవిధాలుగా జగన్ ప్రజలను వంచనకు గురిచేస్తున్నారని ప్రజలకు అర్ధమైందన్నారు. టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్6 పథకాలపై ఆదరణ పెరుగుతుందని, ముఖ్యంగా బీసీ డిక్లరేషన్, బీసీ రక్షణచట్టం, 50 సంవత్సరాలకే పెన్షన్లు, రూ.4వేలకు పింఛన్ల పెంపుదల, నిరుద్యోగులకు భృతి, ఇంట్లో చదువుకొనే ఆడ పిల్లలందరికీ ఆర్థికసాయం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఎస్సీ వర్గీకరణ మొదలైన అంశాలు ప్రజలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. వైసీపీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర లేదని, ఇసుక, మద్యం పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేసిన విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ప్రవీణ్ అన్నారు. ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీ కృష్ణ దేవరాయలను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.



విలేకరులతో మాట్లాడుతున్న భాష్యం ప్రవీణ్


ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలతో కన్నా లక్ష్మీనారాయణ

సంపద సృష్టించే నాయకుడు చంద్రబాబు

● సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

● నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

సత్తెనపల్లిరూరల్, ఏప్రిల్ 27: సంపదను సృష్టించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేసే నాయకుడు చంద్రబాబు నాయుడు అయితే రాష్ట్ర సంపదను దోచుకొని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని దీపాలదిన్నెపాలెం, అబ్బూరు గ్రామాల్లో శనివారం కన్నా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సంపద సృష్టించే వారు కావాలో, సంపద దోచుకొనే వారు కావాలో రాష్ట్ర ప్రజలు నిర్ణయించు కొనే సమయం ఆసన్నమైందన్నారు. వైసీపీ అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో విధ్వంసమే తప్పా అభివృద్ధి లేదన్నారు. ముందుగా కన్నా ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మమేకమై సైకిల్ గుర్తుపై ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సూపర్ - 6 పథకాల పై ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను ప్రజలకు అందించారు. ఆయా గ్రామాలకు వచ్చిన కన్నాకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అళ్ళ అమరేశ్వరరావు, మక్కపాటి రామచంద్రరరావు, మన్నెం శివ నాగమల్లేశ్వరరావు, మానుకొండ వీర వర ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలన అంతం, కూటమి పంతం

సత్తెనపల్లి: 'అరాచకపాలన అంతం కూటమి పంతం' అని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రామురామ్ నగర్‌లో గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నాడన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేశాడన్నారు. ఏ ఒక్క ప్రాజెక్టును నిర్మించిందిగానీ, పూర్తిచేసిందిగానీ లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? జగన్‌కు బుద్ధి చెబుదామని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అమరావతి రాజధానిగా కొనసాగాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా ఎన్‌డీఏ కూటమిని గెలిపించాలన్నారు.


కన్నా సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

కన్నా సమక్షంలో టీడీపీలోకి చేరికలు

ముప్పాళ్ళ : మండలంలోని పలుదేవర్ల పాడుకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు శనివారం సత్తెనపల్లిలోని కన్నా కార్యాలయంలో టీడీపీలో చేరారు. వారికి కన్నా లక్ష్మీనారాయణ టీడీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో నేలపాటి ప్రభాకర్, నేలపాటి నిమ్మయ్య పలువురు ఉన్నారు. కార్యక్రమంలో పలుదేవర్లపాడు ఉప సర్పంచ్ లావు సాంబ శివరావు, అత్తోట ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న భాష్య ప్రవీణ్

120 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

● పసుపు కుండువాలు కప్పి ఆహ్వానించిన భాష్యం ప్రవీణ్

బెల్లంకొండ, ఏప్రిల్ 27: మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 120 వైసీపీ కుటుంబాలు శనివారం పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరారు. కందిపాడు గ్రామానికి చెందిన 10, చంద్రాజుపాలెం 10, మాచాయపాలెంలో 30, వెంకటాయపాలెం 20, న్యూ చిట్యాల ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ 10, గంగిరెడ్డిపాలెం 40 కుటుంబాల వారు పసుపు కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నియోజక వైసీపీ నేతలు అవినీతి ఊబిలో కూరుకు పోయారని, అందుకే అన్ని గ్రామాల్లోని ప్రజలు వైసీపీని వీడి టీడీపీ చేరుతున్నారని తెలిపారు. మండలంలో పూర్వ వైభవం వచ్చేలా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, లక్ష్మీనారాయణ, గొట్టం రమణ, బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, వెన్నా సీతారామిరెడ్డి, సర్పంచ్ జ్యోతి సముద్రం, హనుమంతరావు నాయక్, నాగమణి బాయి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊటుకూరులో భాష్యం లావణ్య ఎన్నికల ప్రచారం..

క్రోసూరు: మండలంలోని ఊటుకూరులో శనివారం టీడీపీ కూటమి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన భార్య భాష్యం లావణ్య, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి వేగుంట రాణి, టీడీపీ మైనార్టీ సెల్ మహిళా నేతలు నూర్జహాన్‌బేగం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారితో పాటు అనేక మంది మహిళలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.


అచ్చంపేటలో మాట్లాడుతున్న కొమ్మాలపాటి శ్రీధర్

చిన్నపాటి దెబ్బకి 12 రోజులు నటించాడు

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఎద్దవా

అచ్చంపేట, ఏప్రిల్ 27 : చిన్నపాటి రాయి దెబ్బకి తలకు స్టిక్కర్ వేసుకొని సీఎం జగన్‌రెడ్డి 12 రోజులు నటించాడని, దాని ద్వారా ప్రజల సానుభూతి పొందాలనుకున్నాడని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. శనివారం రాత్రి అచ్చంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అరాచకాలు, అక్రమాలతో కాలం గడిపి సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడటానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సిగ్గుండాలన్నారు. ఇసుక, మద్యం, ఘనులు దోపిడీచేసి కోట్లు గడించారని, ఏమి సంపాదించనట్లు నాటకాలడుతున్నారన్నారు. వారి అక్రమార్జనను ఎన్ని కోట్ల రూపాయలు గుమ్మరించినా ఈ ఎన్నికల్లో విజయం ఎన్‌డీఏ కూటమిదేనన్నారు. అమరావతి, పోలవరం, చంద్రబాబు నాయుడు ద్వారానే పూర్తవుతాయని, తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీనవర్గాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం అవుతాడని, ఇక్కడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో టీడీపీ గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. సమావేశంలో భాష్యం నవీన్, స్థానిక మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అనతరం అచ్చంపేటలోని బీసీ, ఎస్సీ కాలనీల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు సూపర్ - 6 పథకాలను వివరించారు. కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

జీతాల కోసం గగ్గోలు..



జీతాల కోసం మునిసిపాల్టీ వద్ద పారిశుధ్య కార్మికులు ఆందోళన చేసినప్పటి చిత్రం

చివరకు పారిశుధ్య కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితికి మునిసిపాల్టీ నెట్టి వేయబడింది. పారిశుధ్య కార్మికులకు ఫిబ్రవరి, మార్చి నెలల జీతాలు చెల్లించలేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మార్చి నెల జీతం నేటివరకు చెల్లించలేదు. దీంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. జీతాలు చెల్లించకపోవడంతో పారిశుధ్య కార్మికులు మెరుపు సమ్మె చేసిన విషయం తెలిసిందే. జీతాలు, విద్యుత్ బకాయిలు, తాగునీటి పనులకు చెల్లించిన తర్వాతే ఇతర పనులు నిధులు వినియోగించాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వం బాదుడే బాదుడు అన్న నినాదాన్ని అమలు చేస్తోంది. పురాల పౌరులపై మరోసారి ఆర్థికభారం మోపింది. పన్ను పెరుగుదలకు హద్దే లేకుండా పోయింది. ఉన్న ఆస్తిపన్నును 15 శాతం పెంచేసింది. వరుసగా నాల్గవ ఏడాది పెంచింది. చెత్త పన్నుకు తోడు ఆస్తి పన్ను పెంపుదలపై పట్టణవాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా వారి మొర జగన్ సర్కార్ లక్ష్య పెట్టలేదు. నాలుగు విడతల్లో ఒక్క నరసరావుపేట మునిసిపాల్టీ పౌరులపై రూ.4.47 కోట్ల ఆస్తి పన్ను భారం వేసింది.

పన్నులు ఫుల్ సేవలు నిల్

- జగనన్న వీర బాదుడు
- పురపౌరులపై ఆస్తి పన్ను భారం
- ఆస్తి పన్ను భారం రూ.4.7 కోట్ల పైమాటే
- అయినా అందని పుర సేవలు
- పట్టణంలో పడకేసిన పారిశుధ్యం
- పారిశుధ్య కార్మికులకు జీతాల్లేవు..

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఆస్తి పన్ను విషయంలో ప్రభుత్వ తీరు తగ్గేదేలే అన్న రీతిన వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. గతంలో అద్దె విలువ, మునిసిపాల్టీలో జోన్‌ల వారీగా రేట్లు నిర్ణయించి పన్ను విధించేవారు. ఈ విధానం 1997 నుంచి అమలు అవుతోంది. భవన నిర్మాణ కొలతలను కూడా పరిగణనలోకి తీసుకునేవారు. మునిసిపాల్టీ గెజిట్ ప్రకారం రేట్లు జోన్‌ల వారీగా పన్ను నిర్ణయించే వారు. గతంలో భవనానికి మాత్రమే పన్ను విధించేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక కొత్త విధానంలో భవనంతో పాటు, ఒక వేళ భవనం చుట్టు ఖాళీ వదిలితే ఈ స్థలానికి పన్ను విధిస్తున్నారు. దీంతో పన్ను అమాంతం పెరిగింది. ప్రజల జేబును ఎన్ని విధాలుగా ఖాళీ చేయవచ్చో మునిసిపాల్టీల్లో నూతన ఆస్తిపన్ను విధానం తెలియజేస్తోంది.

ఆస్తి విలువ ఆధారంగా విధిస్తున్న పన్ను ఏటా పెరుగుతోంది. క్యాపిటల్ వాల్యు ప్రకారం పన్ను నిర్ణయించిన సమయంలో గతంలో చెల్లిస్తున్న పన్నుకు కొత్త విధానంలో నిర్ణయించిన పన్నుకు మధ్య వ్యత్యాసాన్ని నిర్ధారిస్తారు. తేడా ఉన్న పన్ను ఏటా 15 శాతం పన్ను పెరుగుతోంది. మార్కెట్ విలువకు సమానం అయ్యేవరకు పన్ను ఆ మాదిరిగా పెరుగుతూనే ఉంటుంది. ఈ పన్నుల బాదుడేమిటని జనాలు ప్రశ్నిస్తున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో రూ.100 ఉన్న పన్ను నాలుగు విడతల పెంపుదలతో 175కు పెరిగింది. ఈ పన్నుల బాదుడు మునిసిపాల్టీలో ఆరంభమేకాని అంతం కాదని చెప్పవచ్చు. నరసరావుపేట మునిసిపాల్టీలో 2019-20 ఆర్థిక సవంత్సరానికి రూ.7 కోట్లు ఉన్న పన్ను డిమాండ్ నాలుగు విడతల పన్ను పెంపుదలతో రూ.11.70 కోట్లకు చేరింది. అంటే దాదాపు రూ.4.70 కోట్లు ఆస్తి పన్ను భారాన్ని నరసరావుపేట జనాలపై వేశారు. దీనికి తోడు చెత్త పన్ను కూడా విధించింది. నెలకు రూ.60 చొప్పున ఏడాదికి రూ.720 ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పేదలు ఆస్తి పన్ను కంటే చెత్త పన్ను అధికంగా చెల్లిస్తుండటం గమనార్హం. పన్నులు తగ్గించాలని ప్రజలు కోరుతున్నా పట్టించుకోక పోతుండటంతో ప్రభుత్వంపై పన్ను దారులు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు.

పుర ప్రజల నుంచి ముక్కు పిండి పన్ను వసూలు చేస్తున్న ప్రభుత్వం వారికి మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలమైంది. నిధులు దుబారా చేయడంలో రాష్ట్రంలోనే ఇక్కడి అధికారులు ముందు వరుసలో ఉన్నారన్న విమర్శలున్నాయి. మొక్కల కొనుగోలులో పెద్దఎత్తున నిధులు దుర్వినియోగం అయ్యాయన్న ఆరోపణలున్నాయి. నీటి సరఫరా విభాగంలో పైపులైన్ల మర్మమతుల మాటున నిధులు కాజేశారన్న విమర్శలున్నాయి. పారిశుధ్య కార్మికులకు ఫిబ్రవరి, మార్చి నెలల జీతాలు చెల్లించలేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మార్చి నెల జీతం నేటి వరకు చెల్లించలేదు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) పథకం అటకెక్కింది. పరిశుభ్రత పెరగక పోగా అపరిశుభ్రత తాండవిస్తోంది.

పుష్ప బెల్లాలా మునిసిపల్ నిధులు

నరసరావుపేట మునిసిపాల్టీలో నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. నిధులు దుబారా చేయడంలో రాష్ట్రంలోనే ఇక్కడి అధికారులు ముందు వరుసలో ఉన్నారన్న విమర్శలున్నాయి. పోలీసు, వైద్య ఆరోగ్య శాఖల పనులకు కూడా మునిసిపాల్టీ నిధులు వెచ్చించారు. ఎస్పీ కార్యాలయ పనులకు మునిసిపాల్టీ నిధులు చెల్లించడం నిబంధనలకు విరుద్ధమే. అదీ కూడా పూర్తయిన పనులకు టెండర్ నిర్వహించి బిల్లులు చెల్లించారు. ఎస్పీ కార్యాలయ పనులకు సంబంధించిన ఫైల్‌పై సంతకం చేయని కారణంగానే కమీషనర్‌ను బదలీ చేయించి బిల్లులు డ్రా చేశారు. పెద చెరువులో మునిసిపాల్టీ కేంద్ర ప్రభుత్వ నిధులతో వైఎస్ఆర్ అర్బన్ హెల్త్‌క్లినిక్ నిర్మాణాన్ని చేపట్టింది. భవన నిర్మాణానికి రూ.35 లక్షలు ఖర్చు చేసింది. దీనిని బలవంతంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి తీసుకున్నారు. భవనాన్ని తీసుకొనే సందర్భంగా మునిసిపాల్టీ ఖర్చు చేసిన రూ.35 లక్షలు తిరిగి ఇవ్వడంతో పాటు క్లినిక్ నిర్మాణానికి అదే ప్రాంతంలో ప్రభుత్వ స్థలం కేటాయించేలా కలెక్టర్ మునిసిపల్ అధికారుల మధ్య కుదిరిన ఒప్పందం నేటికి అమలు కాలేదు. ప్రభుత్వం వైద్యశాలకు సంబంధించిన పలు పనులను మునిసిపల్ నిధులతో పూర్తిచేశారు.

ఆడిట్‌లోనూ అక్రమాలు

మునిసిపల్ నిధుల వినియోగంపై ఏటా ఆడిట్ చేస్తారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగించిన నిధులపై ఆడిట్‌లో అక్రమాలు బయటపెట్టాల్సి ఉంది. మొక్కల కొనుగోలులో పెద్దఎత్తున నిధులు దుర్వినియోగం అయ్యాయన్న ఆరోపణలున్నాయి. నీటి సరఫరా విభాగంలో పైపులైన్ల మర్మమత్తుల మాటున నిధులు కాజేశారన్న విమర్శలున్నాయి. ఇవి బయటపడకుండా ఆడిట్ అధికారులను మేనేజ్ చేస్తున్నారన్న ప్రచారం జరగుతోంది. కౌన్సిల్ లేకపోవడంతో అధికారుల అక్రమాలకు అడ్డు లేకుండా పోయిందన్న అభిప్రాయయం వ్యక్తమవుతోంది. గతంలో ఉన్న ప్రత్యేక అధికారి కూడా అక్రమాలకు ఊతం ఇచ్చారన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఇంధనం కొనుగోలు కూడా పెత్తఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. అధికారపార్టీ నేతల కనుసన్నల్లోనే మునిసిపల్ నిధుల వినియోగం జరగడం గమనార్హం.

ఆరుగురు కమిషనర్ల బదిలీ

మునిసిపాల్టీని అధికార పార్టీ జేబు సంస్థగా మార్చుకుంది. పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడింది. చివరకు కరోనాకు వినియోగించిన నిధులను కాజేసిన ఘనత కొందరు నేతలకు దక్కింది. వారు చెప్పిన ఫైల్‌పై సంతకం చేయని అధికారులను ఇక్కడ నుంచి బదిలీ చేయించారు. ఐదేళ్ల వ్యవధిలో ఆరుగురు కమీషనర్‌లు బదలీ అయ్యారు. ఐదుగురు మునిసిపల్ ఇంజనీర్లను బదిలీ చేయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన యడ్ల పందాలకు సంబంధించిన బిల్లును మునిసిపాల్టీ నుంచి తీసుకొనేందుకు చేసిన ప్రయత్నాన్ని అడ్డుకున్నందుకు కమీషనర్‌ను బదిలీ చేశారు. నీటి ట్యాంకర్‌ల ద్వారా అక్రమ నీటి దందాను అడ్డుకునేదుకు ప్రయత్నించిన మునిసిపల్ ఇంజనీరును ఇక్కడ నుంచి సాగనంపారు. అక్రమాలకు సహకరించకపోతే అధికారులను బదలీ చేయించారు. ఇంజనీరింగ్ విభాగంలో ఒక్క అధికారికి మాత్రమే ఐదేళ్ల విధులు నిర్వహించే అవకాశాన్ని అధికార పార్టీ కల్పించింది.

క్లాప్.. అట్టర్ ప్లాప్



కంపోస్టు యార్డులా పల్నాడు రహదారి

పురపాలక సంఘంపై చెత్త ఆటోల ఆర్థిక భారం మోయలేని స్థితికి చేరింది. చెత్త పన్ను చెల్లింపుకు ప్రజలు ససేమిరా అంటుండటంతో ఆటోల అద్దె మునిసిపల్ సాధారణ నిధుల నుంచి చెల్లించాల్సి వస్తోంది. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) పథకం అటకెక్కింది. పరిశుభ్రత పెరగక పోగా అపరిశుభ్రత తాండవిస్తోంది. ఇంటింటి నుంచి తోపుడు బండ్ల ద్వారా పాత విధానంలోనే చెత్త సేకరణ చేస్తున్నారు. రహదారులు వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోయి అవి కంపోస్టు యార్డులను తలపిస్తున్నారు. చెత్త పన్ను వసూలు చేసుకుంటూ మునిసిపాల్టీ పరిశుభ్రతను గాలికొదిలేసింది. రోజు 68 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటి నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. 68 మంది పర్మినెంట్, 327 మంది కాంట్రాక్ట్ కార్మికులు పారిశుధ్య పనులు చేస్తున్నారు. వీరికి సుమారు రూ.కోటి జీతాల కింద చెల్లిస్తున్నారు. జీతాలతో పాటు, వాహనాలకు ఇంధనం, పారిశుధ్య సామాగ్రి ఇలా దాదాపు ఏడాదికి రూ.14 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నా పరిశుభ్రత కానరావడంలేదు.

తాగు నీటిని అమ్ముకుంటున్నారు



నీటిని తరలిస్తున్న ట్యాంకర్

మునిపాల్టీలో ట్రాక్టర్ ట్యాంకర్ నీరు రూ.700 విక్రయిస్తున్నారు. రోజుకు ఇలా దాదాపు 35 ట్యాంకర్ల నీటి అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ట్యాంకర్ల ద్వారా జరిగే నీటి సరఫరా పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. బంగళాల్లోనే మునిసిపల్ అధికారులు ఉంటారు... వారి కళ్ల ఎదుట జరు గుతున్నా నీటిదందాను అరికట్టక పోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజా ధనం మట్టిపాలు



శిథిలమౌతున్న రోడ్డు ఊడ్చే యంత్రం

లక్షలు వెచ్చించి ఒక్కో వాహనాన్ని మునిపాలిటీ కొనుగోలు చేసింది. వీటికి వినియోగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. లారీలు, ఆటోలు, ఈ బైక్‌లు, ట్రాక్టర్లు, ఫాగింగ్ యంత్రాలు, రోడ్డు ఊడ్చే యంత్రాలు ఇలా వివిధ వాహనాల నిర్వహణ అస్తవ్యవస్తంగా ఉంది. పాడైన వాహనాలకు మరమ్మత్తులు నిర్వహించకుం డా వాటిని వదిలేశారు. వాటి స్థానంలో అద్దె వాహనాలను ఏర్పాటు చేసుకొని మునిసిపల్ నిధులను దుబారా చేస్తున్నారు.

షాపులను లీజుకు ఇవ్వకుండా వదిలేసిన వైనం



మొక్కలు పెరుగుతున్న కాంప్లెక్స్‌లోని షాపులు

ఆదాయ వనరులను వినియోగించుకోవడంలో పురపాలక సంఘం ఘోరంగా విఫలమైంది. రూ.7.40 కోట్ల వ్యయంతో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను వినియోగించడంలేదు. ఇందుకు వెచ్చించిన నిధులు నిరుపయోగంగా మారాయి. ఐదేళ్లుగా ఆదాయాన్ని వదిలేసింది. కూరగాయల హోల్‌సేల్, మాంసం, చేపల మార్కెట్‌ల కోసం షాపులను మునిసిపాల్టీ నిర్మించింది. వీటిని లీజుకు ఇవ్వకుండా వదిలేయడంతో వీటిలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మందు బాబులకు అడ్డాగా మారింది. కాంప్లెక్స్ నిర్వహణ అంశంలో ఇది మా సొంత ఆస్తి కాదుగా అన్న రీతిలో అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇక మటన్, చేపల మొక్కుబడిగా హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ షాపులను వినియోగిస్తున్నారు. మాంసం, చేపల విక్రయాలు మార్కెట్‌లను మూసివేసి ఉంచారు. రోడ్ల వెంట ప్రతి ఆదివారం జరుగుతున్నాయి. కాంప్లెక్స్ ఎదుట రోడ్డు వైపుకు 10 షాపులు నిర్మించారు. వీటిని కూడా లీజుకు ఇవ్వలేదు. కాంప్లెక్స్ ద్వారా ఏటా లక్షల్లో ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంది.

రూ.69 కోట్లు వృధా




మురుగునీటి శుద్ధి ప్లాంట్

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రజా రోగ్యం దృష్ట్యా రూ.69 కోట్లు వెచ్చించి భూగర్భ మురుగునీటి పథకాన్ని నిర్మించారు. ఈ పథకం ఉన్నా మురుగునీటి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. పూర్తిస్థా యిలో దీనిని సద్వినియోగ పరి చేందుకు పురపాలక సంఘం ప్రయత్నించడం లేదు. భూగర్భ డ్రెయినేజ్ పథకం అమల్లోకి వస్తే మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, దోమల బెడద తీరుతుంది. ప్రతి గృహానికి మురుగు నీటి కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. ఈ ప్రక్రియను అధికారులు నూరుశాతం పూర్తి చేయడంలో పురపాల కులు ఘోరంగా విఫలమయ్యారు.

మూడు సెగ్మెంట్లలో ఒక బ్యాలెట్టే

- లోక్‌సభతో పాటు నాలుగు అసెంబ్లీలకు తేలాలి
- 29న నామినేషన్ల ఉపసంహరణతో బ్యాలెట్లపై స్పష్టత



నరసరావుపేట, ఏప్రిల్ 27: ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్య ప్రకారం ఈవీఎం బ్యాలెట్లను ఏర్పాటు చేస్తారు. 15 మందికి మించి అభ్యర్థులు బరిలో నిలిస్తే రెండు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటుచేస్తారు. ఒక ఈవీఎం బ్యాలెట్ యూనిట్‌లో 15 గుర్తులతో పాటు నోటా ఉంటుంది. అంటే 15మంది అభ్యర్థుల కంటే ఎక్కువగా ఉంటే రెండో బ్యాలెట్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలి. ఈ ప్రకారం పల్నాడు జిల్లాలో నామినేషన్ల పరిశీలన అనంతరం మూడు అసెంబ్లీ స్థానాల్లో ఒక బ్యాలెట్ యూనిట్ సరిపోతుందని తేలింది. పెదకూరపాడు నియోజకవర్గంలో 26 మంది నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలనలో 15 మంది నామినేషన్లను తిరస్కరించారు. దీంతో ఇక్కడ బరిలో 11 మంది అభ్యర్థులే ఉన్నారు. అలాగే గురజాలలో 25 మంది నామినేషన్లు దాఖలు చేయగా 12 మంది నామినేషన్లను తిరస్కరించడంతో పోటీలో 13మంది అభ్యర్థులు మిగిలారు. మాచర్ల నియోజకవర్గంలో 24మంది నామినేషన్లు దాఖలు చేయగా 9మంది నామినేషన్లను తిరస్కరించడంతో పోటీలో 15 మంది ఉన్నారు. దీంతో పెదకూరపాడు, గురజాల, మాచర్లలో బరిలో నిలిచిన అభ్యర్థులు 15 మందికంటే తక్కువ కావడంతో ఇక్కడ ఒక బ్యాలెట్ యూనిట్ సరిపోతుందని అధికారులు తేల్చారు.

తేలాల్సిన నియోజకవర్గాలు..

నరసరావుపేట లోక్‌సభ స్థానానికి 27 మంది నామినేషన్లు దాఖలు చేయగా 8 మందివి తిరస్కరించగా 19 నామినేషన్లను ఆమోదించారు. చిలకలూరిపేటలో 33 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఏడుగురువి తిరస్కరించగా 26 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. సత్తెనపల్లిలో నామినేషన్ల పరిశీలన అనంతరం 20 మంది, వినుకొండలో 16 మంది, నరసరావుపేటలో 16 మంది నామినేషన్లను ఆమోదించారు. నామినేషన్ల ఉపసంహరణకు సోమవారం వరకు గడువు ఉంది. ఈ నియోజకవర్గాల్లో ఎన్ని బ్యాలెట్ యూనిట్లు అవసరమనేది సోమవారంతో స్పష్టత వస్తుంది.



ఈవీఎం బ్యాలెట్ యూనిట్

5,562 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో

జిల్లాలో 1926 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. బ్యాలెట్ యూనిట్లు లోక్‌సభకు ఒకటి, అసెంబ్లీకి ఒకటి చొప్పున 3852 అవసరం ఉంటుందని అంచనా వేశారు. అదనంగా 1,710 బ్యాలెట్ యూనిట్లు (5,562) అందుబాటులో ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారులు ప్రకటించారు. లోక్‌సభ స్థానంలో నలుగురు అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకోకుంటే మరో 1926 బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉంటుందని అంచనా. అలాగే చిలకలూరిపేటలో 239, సత్తెనపల్లిలో 274, నరసరావుపేటలో 245, వినుకొండ నియోజకవర్గంలో 299 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఈ నియోజకవర్గాల్లో 15 కన్నా ఎక్కువ మంది అభ్యర్థులు ప్రస్తుతం పోటీలో ఉన్నారు. ఒక వేళ వీరిలో ఏ ఒక్కరూ తమ నామినేషన్‌ను ఉపసంహరించుకోకుంటే మరో 1,057 బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతాయని ఎన్నికల యంత్రాంగం అంచనా. బ్యాలెట్ యూనిట్ల అవసరంపై సోమవారంతో స్పష్టత వస్తుంది.

స్ట్రాంగ్ రూం, పోలింగ్ కేంద్రాల పరిశీలన



స్ట్రాంగ్ రూం పరిశీలనలో ఎన్నికల అబ్జర్వర్ బూరే సర్వేశ్వర్ నరేంద్ర

మాచర్లటౌన్, ఏప్రిల్ 27: ఎన్నికల అబ్జర్వర్ బూరే సర్వేశ్వర్ నరేంద్ర శనివారం రిటర్నింగ్ ఆఫీసర్ శ్యాంప్రసాద్‌తో కలిసి పట్టణంలో పర్యటించారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లోని స్ట్రాంగ్ రూంను, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. అలాగే జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు, మండలంలోని కంభంపాడులో ఆరు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజున ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలైన బస్సులు, ఆహారం, తాగు నీటి వంటి వాటిపై పలుసూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు, బూత్ లెవల్ సిబ్బంది ఉన్నారు.

దళితులంటే జగన్‌కు చిన్నచూపు

- సంక్షేమ పథకాలను రద్దు చేసి ద్రోహం
- ముస్లింలపై పెరిగిన వేధింపులు, దాడులు
- రచ్చబండ కార్యక్రమాల్లో నారా లోకేశ్



మంగళగిరి షరాఫ్ బజార్ రచ్చబండలో మాట్లాడుతున్న లోకేశ్

మంగళగిరి, ఏప్రిల్ 27: ముఖ్యమంత్రి జగన్‌కు దళితులంటే చిన్నచూపు. దళితుల సంక్షేమానికి సంబంధించిన టీడీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని పథకాలను రద్దు చేశారు. దళితులకు సీఎం జగన్ తీరని ద్రోహం చేశారు.రాష్ట్ర చరిత్రలో గత ఐదేళ్లలో దళితులకు జరిగినంత అన్యాయం మరెప్పుడూ జరగలేదు.. అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కూటమి అభ్యర్థి నారా లోకేశ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి ఆయన పెదవడ్లపూడి, మంగళగిరి షరాఫ్ బజారు, ఇందిరానగర్‌లలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ కార్పొరేషన్‌ను జగన్ పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఐదేళ్లలో కార్పొరేషన్ ద్వారా ఏఒక్కరికైనా స్వయం ఉపాధి రుణాలను ఇప్పించారా అని నిలదీశారు. వైసీపీ హయాంలో దళితుల సంక్షేమం పూర్తిగా ఎండమావిగా మారిందన్నారు. దళితుల సంక్షేమంపై వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ముస్లింలు, దళితులపై వేధింపులు, దాడులు పెరిగాయన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి డోర్ డెలివరీ చేసిన సంగతి రాష్ట్ర ప్రజలందరికీ గుర్తుండే ఉంటుందన్నారు. అటువంటి వ్యక్తిని జగన్ తన పక్కన కూర్చోబెట్టుకోవడం దేనికి సంతకేతమని ప్రశ్నించారు. గతంలో తాము రంజాన్ తోఫా, మసీదులకు నిధులు, ఇమామ్, మౌజామ్‌లకు గౌరవ వేతనాలు అందిస్తే జగన్ వాటిని రద్దుచేశారన్నారు. జగన్ ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక నంద్యాలలో అబ్దుల్ సలామ్ కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. పలమనేరులో మిస్బా ఆత్మహత్య చేసుకుందన్నారు. వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం పోరాడిన నేరానికిగాను ఇబ్రహీంను నరసరావుపేటలో నరికి చంపారన్నారు. సీఏఏ గురించి టీడీపీపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు పార్లమెంటులో ఆ బిల్లుకు అనుకూలంగా గంపగుత్తగా ఎందుకు ఓట్లేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెదవడ్లపూడిలో దళితులకు కమ్యూనిటీ హాలును నిర్మిస్తామన్నారు. భూమిని కొనుగోలు చేసి శ్మశానానికి స్థలాన్ని కేటాయిస్తామన్నారు. భూగర్భ డ్రెయినేజీలను నిర్మించి దోమల బెడద లేకుండా చర్యలు చేపడతామన్నారు. పొలాల మధ్య డొంకరోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

స్వర్ణకార భవన్, కార్పొరేషన్ ఏర్పాటు


స్వర్ణకారులను ఆదుకునేందుకు రాష్ట్రంలో వారి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌తోపాటు మంగళగిరిలో స్వర్ణకార భవన్‌ను ఏర్పాటుచేస్తామని లోకేశ్ షరాఫ్‌బజార్‌లో జరిగిన రచ్చబండలో హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో టీడీపీకి ఓటేశారనే నెపంతో స్వర్ణకారులపై పోలీసులు వేధింపులు అధికమయ్యాయన్నారు. స్వర్ణకారులకు గుర్తింపుకార్డులను ఇప్పించి వారికి రక్షణ కల్పిస్తామన్నారు. మంగళగిరిలో గోల్డ్ సెజ్‌ను ఏర్పాటు చేయించి ల్యాబ్ డైమండ్, ఆధునిక ఆభరణాల తయారీపై శిక్షణను ఇప్పిస్తామన్నారు. ఆప్కోను ప్రక్షాళన చేస్తామన్నారు వడ్లపూడివాసులకు కృష్ణాజలాలను అందిస్తామన్నారు.

అందరితో శభాష్ అనిపించుకుంటా

ఎన్నికల కోసం మాటలు చెప్పడం కాదు.. చెప్పినవన్నీ గుర్తుంచుకుంటా.. ప్రతీ పనిని, ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి మీ అందరిచేత శభాష్ అనిపించుకుంటానని మంగళగిరి ఇందిరానగర్‌వాసులకు మంగళగిరి ఇందిరానగర్‌లో తెలిపారు. పనిచేయాలనే తపన, పట్టుదలతోనే తాను మంగళగిరికి వచ్చానన్నారు.

తొలి స్పీకర్‌లు.. ఇక్కడి వారే

- ఆంధ్రప్రదేశ్ తొలి స్పీకర్ నల్లపాటి
- నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్ డాక్టర్ కోడెల



నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి



డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట, ఏప్రిల్27: పల్నాడు జిల్లా నేతలకు అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రరాష్ట్ర తొలి స్పీకరుగా నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి, నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్‌గా డాక్టర్ కోడెల శివప్రసాదరావు పనిచేశారు. 1955లో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నరసరావుపేట న్యాయవాది నల్లపాటి వెంకట్రామయ్య తొలి స్పీకర్‌గా పనిచేశారు. నల్లపాటి నరసరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఆయన ఎన్నికయ్యారు. 1952లో జరిగిన ఎన్నికల్లో కేఎంపీపీ అభ్యర్థిగా పోటీచేసిన నల్లపాటి కాంగ్రెస్ అభ్యర్థి కేవీ రెడ్డిపై విజయం సాధించారు. 1955లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసి సీపీఐ అభ్యర్థి కే రంగారావుపై గెలుపొందారు. వరుసగా రెండోసారి ఎన్నికైన వెంకట్రామయ్య చౌదరిని శాసనసభాపతిగా ఎన్నుకొన్నారు.

నవ్యాంధ్ర తొలి శాసన సభాపతిగా 2014లో డాక్టర్ కోడెల శివప్రసాదరావును ఎన్నుకున్నారు. ఆయన ఐదేళ్లపాటు స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. స్పీకర్‌గా పలు కార్యక్రమాలను నిర్వహించి అయన ప్రత్యేక గుర్తింపు సాధించారు. డాక్టర్ కోడెల ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం ఆవిర్భావంతో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పిలుపుతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుడిన కోడెల అనతి కాలంతోనే రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడిగా ఎదిగారు. 1983, 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా నరసరావుపేట నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004, 2209 ఎన్నికల్లో నరసరావుపేట నుంచి పోటీ చేసి ఓటమిని చవిచూసిన కోడెల 2014లో సత్తెనపల్లి నియోజక వర్గం నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయనను నవ్యాంధ్ర తొలి శాసనసభాపతి పదవి వరించింది. స్పీకర్‌గా సమర్థంగా విధులు నిర్వహించిన నేతగా గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం హోంశాఖ వంటి కీలక మంత్రి పదవులను అయన అలంకరించారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జీవీ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

జగన్ మ్యానిఫెస్టోను ప్రజలు విశ్వసించరు

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఏప్రిల్ 27: జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజలు విశ్వసించడం లేదని.. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో విద్యుత్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్ ట్యాక్స్‌లు చెత్త పన్ను వంటి పన్నులు పెంచి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. అప్పుల కోసం వేట తప్ప అభివృద్ధి లేదని అన్నారు. ప్రజల విశ్వసనీయత చంద్రబాబు, పవన్‌పై ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. కేంద్రం సపోర్టుతో పోలవరం, అమరావతి రాజధాని నిర్మిస్తామన్నారు. ఎన్‌టీఆర్ కాలనీలు ఏర్పాటుచేసి పేదలకు రెండు సెంట్ల స్థలం కేటాయిస్తామన్నారు. బ్రహ్మనాయుడు కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

సంపద సృష్టి చంద్రబాబుతోనే సాధ్యం: జంగా

అనంతరం జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ సంపద సృష్టించాలంటే అనుభవం ఉన్న చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. రాష్ట్రంలో 11లక్షల కోట్లు అప్పులు చేశారని, ప్రతి వ్యక్తిపై రెండు లక్షలు అప్పు ఉన్న వాస్తవం ప్రజలు గ్రహించాలన్నారు. పరిశ్రమలు లేవు, జీవనోపాధి లేదు, సంక్షేమంతోపాటు అభివృద్ధి కూడా అవసరమన్నారు. ఏపీ రాజధాని లేని రాష్ట్రంగా మారిందన్నారు.

అనంతరం 'అరాచక పాలన అంతం.. కూటమి పంతం..' పోస్టర్‌ను విడుదల చేసి వివేకానందరెడ్డిని హత్యచేసిన దానిలో జగన్మోహన్‌రెడ్డి కుటుంబం హస్తం ఉందని సీబీఐ తేల్చిందని జీవీ ఆంజనేయులు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మురళీకృష్ణయాదవ్, నాగ శ్రీను రాయల్, తిరుమలశెట్టి బాలయ్య, మేడం రమేష్, జగ్గారావు, లగడపాటి వెంకటరావు, గోవిందనాయక్ తదితరులు పాల్గొన్నారు.



సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందిస్తున్న డాక్టర్ చదలవాడ, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయగుప్త తదితరులు

డాక్టర్ చదలవాడను గెలిపించుకుందాం

● ఆర్యవైశ్య నాయకుల పిలుపు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 27: ఆర్యవైశ్యులకు అండగా నిలిచే డాక్టర్ చదలవాడ అరవిందబాబును గెలిపించుకుందామని, దాడులుచేసి, దుర్మార్గాలకు పాల్పడే జగన్‌రెడ్డిని ఓడిద్దామని ఆర్యవైశ్యుల నాయకులు అన్నారు. శనివారం నరసరావుపేట పట్టణంలోని 13, 14 వార్డులలో డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి ఆర్యవైశ్యుల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులిన్ని ముప్పుతిప్పలు పెట్టిన జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమివేసేవరకు ప్రతి ఆర్యవైశ్య సోదరుడూ శ్రమించాలని పిలుపునిచ్చారు. మాజీచైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, ఇతర ఆర్యవైశ్యుల సంఘం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్‌రెడ్డి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులపై దాడులు, వేధింపులు తీవ్రమయ్యాయన్నారు. నల్లబెల్లం పేరుతో చేస్తున్న వేధింపులకు కొదవలేకుండా పోయిందన్నారు. మరోవైపు బోర్డు పన్ను, రోడ్డు పన్ను, చెత్తపన్నుతో వ్యాపారం చేసుకోవాలంటేనే భయపడే పరిస్థితి సృష్టించారన్నారు. చివరికి నరసరావుపేటలో జీటాక్స్ భరించలేక వేలాది మంది వ్యాపారాలు మూసుకోవాల్సి వచ్చిందన్నారు. చంద్రబాబునాయుడుతో మాత్రమే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను గడపగడపనా వివరించారు. సమాజం బాగుపడలన్నా, ప్రజలు బతికి బట్టకట్టలన్నా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రచారంలో పిలుపునిచ్చారు.

నేడు మదమంచిపాడు ఆంజనేయస్వామి తిరునాళ్ల



ఆంజనేయస్వామి మూలవిరాట్

వినుకొండటౌన్, ఏప్రిల్ 27: మండలంలోని మదమంచిపాటి వీరాంజనేయస్వామి తిరునాళ్ల మహోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు రాఘవ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరునాళ్లని పురస్కరించుకొని భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకొని స్వామి వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తిరునాళ్లని విజయవంతం చేయాలని కోరారు. సాయంత్రం ఆలయ సమీపంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

30న 'అభ్యుదయ సాహిత్య యుగకర్త శ్రీశ్రీ'పై చర్చ

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 27: అభ్యుదయ సాహిత్య యుగకర్త శ్రీశ్రీ అనే అంశంపై 30న సాయంత్రం 5.30 గంటలకు నరసరావుపేట పట్టణంలోని పల్నాడు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నామని నరసరావుపేట ఆంధ్ర చైతన్య గ్రూప్, శ్రీనాధ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చిన్నరామిరెడ్డి శుక్రవారం తెలిపారు. చర్చా కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సాధారణ పౌరులు, రచయితలు, కవులు అందరూ పాల్గొనవచ్చునన్నారు. అదనపు సమాచారం కోసం 8106276869 నంబరును సంప్రదించాలన్నారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 27: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి, ఉండవల్లి, కాజ టోల్ ప్లాజ్ వద్ద వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం నేతృత్వంలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా దాదాపు 145 మోటారు కార్లు, 27 కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు, 23 రవాణా వాహనాలను తనిఖీచేశారు. అనంతరం కరీం మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరుకులను రవాణా చేస్తే డ్రైవర్లపై కేసు నమోదుచేసి, సదరు వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. తనిఖీలలో ఆర్టీవోలు గోపాల్, ప్రసాదు, మోటారు వాహన తనిఖీ అధికారులు రాఘవరావు, అనిల్‌కుమార్, మల్లేశ్వరి, సంధ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న డీవై ఈవో వేణుగోపాల్, పట్టణ సీఐ సాంబశివరావు, రామకృష్ణ తదితరులు

10వ తరగతి విద్యార్థులకు అభినందన సభ

వినుకొండ, ఏప్రిల్ 27: పట్టణంలోని గీతాంజలి పాఠశాల్లో శనివారం 10 విద్యార్థులకు అభినందనసభ పాఠశాల కరస్పాండెంట్ వైఎల్ కిషోర్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పల్నాడు జిల్లా డీవై ఈవో వేణుగోపాల్, పట్టణ సీఐ సాంబశివరావు, నర్సరావుపేట చిందు స్కూల్ అధినేత రామకృష్ణలు పాల్గొన్నా రు. పట్టణంలో 10వ తరగతిలో టౌన్‌ఫస్ట్ సాధించిన బి.హర్షిత, 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరికీ జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన శని జగన్‌రెడ్డి: ప్రత్తిపాటి

ఎంపీ లావుతో కలసి తిమ్మాపురం, దింతెనపాడులలో ప్రత్తిపాటి ప్రచారం



తిమ్మాపురంలో ప్రచారం చేస్తున్న ప్రత్తిపాటి, లావు శ్రీకృష్ణదేవరాయులు

యడ్లపాడు, ఏప్రిల్ 27: రాష్ట్రానికి పట్టిన శని జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆ శనిని రాష్ట్రం నుంచి తరిమి తరిమికొట్టాలని చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, జనసేన, బీజేపీ కూటమి నాయకులతో కలసి శుక్రవారం రాత్రి మండలంలోని తిమ్మాపురం, దింతెనపాడులలో ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఎస్సీ కాలనీలోని చర్చిలో ప్రార్థనలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ప్రధాన వీధులలో రోడ్‌షో నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానులు సూపర్ సిక్స్ పథకాలను తెలిపే కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్‌రెడ్డి నవరత్న పథకాలు ఓ మోసమని, బటన్ నొక్కుడు తప్ప ఎకౌంట్‌లో డబ్బులు పడవన్నారు. తాము అధికారంలోకి వచ్చాక అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలతో పేదలందరికీ మేలు కలుగుతుందన్నారు. జగన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఎంతో ప్రమాదకరమైనదని, అది అమలైతే ప్రజలు తమ సొంత ఆస్తులపై హక్కులు కోల్పోతారని, తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. అధికారం లేకపోతే జైలుకు పోతానన్న భయంతో జగన్‌రెడ్డి అనేక అబద్ధాలు చెబుతున్నాడని, ఏ రోజు అధికారం కోల్పోతే ఆ రోజు జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు.

లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందని అయితే ఏదో విధంగా ప్రజలను పక్కదారి పట్టించి వారివైపు తిప్పుకునేందుకు ఐప్యాక్‌తో కలసి కొత్త పథకంతో ముందుకు వచ్చారన్నారు. ఐప్యాక్ సర్వేలన్నీ ఫేక్ సర్వేలని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని సైతం మోసం చేస్తున్నదన్నారు. ఏనాడూ తాను వైసీపీని విమర్శించలేదని, అయితే తాను అనని మాటలను అన్నట్లుగా వక్రీకరించి రాతలు రాశారన్నారు. సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్‌ద్వారా తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ఖండించారు. రాష్ట్రంలో టీడీపీ గాలి వీస్తోందని, ప్రజలు స్వచ్ఛందంగా సభలకు రావడమే అందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షుడు తాటిపర్తి జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్, సీనియర్ టీడీపీ నాయకలు పావులూరి శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రభావతి, ఎంపీటీసీ పి.రాజేశ్వరి, మండల టీడీపీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

యడ్లపాడులో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం

యడ్లపాడు, ఏప్రిల్ 27: మండల కేంద్రమైన యడ్లపాడులో తెలుగు దేశం పార్టీ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాన గ్రామంతోపాటు ఎర్రచెరువు, మేదరవీధులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీల నివేశన స్థలాలకు రెండెకరాలిస్తా: పావులూరి

తిమ్మాపురం (యడ్లపాడు), ఏప్రిల్ 27: గ్రామంలోని ఎస్సీలకు రెండెకరాలను నివేశన స్థలాల కోసం ఉచితంగా ఇవ్వనున్నట్లు తిమ్మాపురం మాజీ సర్పంచ్, సీనియర్ టీడీపీ నాయకుడు పావులూరి శ్రీనివాసరావు ప్రకటించారు. శుక్రవారం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి, లావులతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీలు చాలామంది నివేశన స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి తన సొంత భూమిని రెండెకరాలు ఇస్తానన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక తాను ఇచ్చిన భూమిలో మౌలికవసతులు కల్పించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రత్తిపాటి, లావులను ఆయన కోరారు. అందుకు స్పందించిన ప్రత్తిపాటి తప్పకుండా ఇళ్ళు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

వైసీపీ సీనియర్ నాయకుడు టీడీపీలో చేరిక

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 27: కొన్ని దశాబ్దాల కల గడియార స్తంభం నుంచి పసుమర్తి పొలాలకు వెళ్లే ఓగేరువాగుపై డబుల్ బ్రిడ్జి నిర్మాణం సాకారం చేసిన ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వంలో పనిచేయాలని వైసీపీని వీడి టీడీపీలో చేరిన కొండెబోయిన ఆంజనేయులు వెల్లడించారు. శుక్రవారం జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ఆయన ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ అక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు సాధ్యంకాని బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా సుసాధ్యం చేశామని, దీనివల్ల అక్కడ భూముల ధరలు పెరిగి అందరూ ఆనందంగా ఉన్నారని ఆయన అన్నారు.

టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్

నాదెండ్ల, ఏప్రిల్ 27: మండలంలోని ఇర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ వంగూరి ఏడుకొండలు టీడీపీలో చేరారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్ నాయుడు సమక్షంలో ఆయన టీడీపీలో చేరారు. అదేవిధంగా బుక్కాపురంనకు చెందిన ముగ్గురు వార్డు మెంబర్లు అల్లం ఆంజనేయులు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారితో పాటు ఆలూరి శ్రీనివాసరావు, సంజీవ రాయుడు, తన్నీరు శ్రీనివాసరావు తదితరులు టీడీపీలో చేరిన వారిలో ఉన్నారు.

టీడీపీ కూటమి గెలుపుతోనే అన్నివర్గాలకు న్యాయం

నాదెండ్ల, ఏప్రిల్ 27: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపుతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని టీడీపీ నాయకులు తెలిపారు. మండలంలోని గణపవరం, సాతులూరు గ్రామాల్లో సూపర్-6 పథకాలపై అవగాహన కల్పించటంతో పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాతులూరులో ఎస్సీ కాలనీలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, గంగా శ్రీనివాసరావు, హిమవంతరావు, జంపని వసంతరావు, బాబు మాదిగ, జాన్ బాబు, కే అచ్చయ్య, జంపని శ్రీను, భూలక్ష్మి, సర్పంచ్ మునుగు శోభారాణి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా మల్లెల

చిలకలూరిపేట, ఏప్రిల్ 27: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పట్టణానికి చెందిన మల్లెల రాజేష్ నాయుడును శనివారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్తిపాటి పుల్లారావు నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడును ప్రత్తిపాటి పుల్లారావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలకురాలు దాసరి ఉషారాణి, మునిసిపల్ వైస్‌చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు. రాజేష్ నాయుడు ప్రస్తుతం గుంటూరు పశ్చిమనియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా కూడా వ్యవహరిస్తున్నారు. అనంతరం రాజేష్ నాయుడు ప్రత్తిపాటి పుల్లారావు, దాసరి ఉషారాణితో కలసి మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఖాయమన్నారు. గుంటూరు పశ్చిమలో, చిలకలూరిపేటలో భారీ మెజార్టీతో టీడీపీ అభ్యర్థులు గెలవబోతున్నారని తెలిపారు. వైసీపీ అభ్యర్థులను అధికారులను బదిలీ చేసినట్టుగా అటూ ఇటూ మార్చి టిక్కెట్లు ఇచ్చారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో పరిపాలన కుంటుపడిందని, విధ్వంసకర పాలన కొనసాగిందన్నారు.



మల్లెల రాజేష్ నాయుడును సత్కరిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

సమష్టిగా డాక్టర్ చదలవాడను గెలిపించాలి

● పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

● ముఖ్య నాయకులతో శ్రీధర్, డాక్టర్ అరవిందబాబు సమావేశం



నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ముఖ్యనాయకులతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 27: రాబోయే ఎన్నికలలో నాయకులందరూ సమష్టిగా కృషిచేసి నియోజకవర్గ అభ్యర్థి చదలవాడ అరవిందబాబును గెలిపించాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం నరసరావుపేటలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, క్లస్టర్ సభ్యులు, మండలపార్టీ అధ్యక్షుడు, ముఖ్యనాయకులతో కొమ్మాలపాటి శ్రీధర్ సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టోను ప్రజలలోకి తీసుకొని వెళ్ళి ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రతి ఒక్క బూత్‌లో మంచి మెజారిటీ వచ్చేలా పనిచేయాలని శ్రీధర్ కోరారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సామాజికవర్గాల వారందరూ గడిచిన ఐదు సంవత్సరాలలో ఏ విధంగా నష్టపోయారో తెలియజేయాలని, టీడీపీ అధికారంలోకి వస్తే వారికి ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో వివరించి, అందరినీ కలుపుకొని నరసరావుపేట నియోజకవర్గంలో పార్టీని గెలిపించాలని నాయకులకు సూచించారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు దాసరి రాజామాష్టర్, వెన్నా సాంబశివారెడ్డి, వేములపల్లి వెంకటనరసయ్య, కపిలవాయి విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి విశ్వేశ్వరరావు, పులుకూరి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ఓటు వేస్తే జీవితం అంధకారమే

● కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు



పట్టణంలోని 26వ వార్డులో సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం చేస్తున్న కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు

వినుకొండ టౌన్, ఏప్రిల్ 27: జగన్మోహన్‌రెడ్డికి మరలా ఓటు వేస్తే ప్రజల జీవితాలు అంధకారమేనని కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 26, 6వ వార్డులో శనివారం జీవీ ఆంజనేయులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకొని వారితో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రం 20ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కిపోయిందని, పట్టణ ప్రజలకు పన్నుల భారం తప్ప వారి సమస్యలను పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. అన్నివర్గాల ప్రజలను మోసం చేసింది వైసీపీ ప్రభుత్వమని విమర్శించారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు ప్రతి దశలో అండగా ఉంటామని దొంగమాటలు చెప్పి ఏకంగా వ్యవసాయ ఉచిత విద్యుత్‌కే ఎసరుపెట్టే చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. రైతులను బెదిరించి స్వచ్ఛందం పేరుతో మీటర్లు బిగిస్తున్న జగన్‌రెడ్డి ప్రతి యూనిట్‌కు బిల్లు వసూలు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. నగదు బదిలీ పేరిట జగన్ ప్రభుత్వం చెబుతున్నవన్నీ దొంగమాటలు అని, తర్వాత రైతులపై పడబోయే భారానికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ప్రజలందరూ ఆలోచించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నాగశ్రీను రాయల్, టీడీపీ నాయకులు షమీమ్‌ఖాన్, ఆయుబ్‌ఖాన్, పీవీ సురేష్ తదితరులు ఉన్నారు.

టీడీపీలో చేరికలు..

టీడీపీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం శావల్యాపురం గ్రామానికి చెందిన మూడు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ పట్టణ కార్యాలయంలో జీవీ ఆంజనేయులు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో శావల్యాపురం మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, నలపాటి వెంకటేష్, గడిపూడి విశ్వనాధరావు, చెరుకూరి చౌదరి, బాలకృష్ణ, ప్రసాద్, కాకాని వేణుగోపాలరావు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

హరీష్ ప్రచారం

పట్టణంలోని 5వ వార్డులో జీవీ ఆంజనేయులు తనయుడు హరీష్ శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడికక్కడే ప్రైవేటు వైన్స్ తరహాలో మద్యం ఏరులై పారిస్తున్న అధికార వైఎస్ కాంగ్రెస్ పార్టీ లిక్కర్ ప్రలోభాలను ఈసీ తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళలు యువత ఉత్సాహంగా పాల్గొని జీవీ ఆంజనేయులుతోపాటు లావు కృష్ణదేవరాయులను గెలిపించాలని కోరారు.



ప్రచారంలో పాల్గొన్న జీవీ తనయుడు హరీష్

పార్లమెంట్ అభ్యర్థుల వ్యయాల పరిశీలన



చిలకలూరిపేటలో రికార్డులు తనిఖీ చేస్తున్న అబ్జర్వర్ సుమిత్ కుమార్

చిలకలూరిపేట, ఏప్రిల్ 27: నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను పరిశీలించేందుకై నియమితులైన పరిశీలకుడు సుమిత్ కుమార్ శనివారం చిలకలూరిపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి విచ్చేశారు. కార్యాలయంలో పార్లమెంట్ అభ్యర్థుల ఎన్నికల వ్యయాలకు సంబంధించి ఆయన రికార్డులను స్వయంగా పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి బీ నారదమునిని పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వాహణ, వ్యయాల నమోదుపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.

వివాహిత ఆత్మహత్య

చిలకలూరిపేట, ఏప్రిల్ 27: పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ కాలనీకి చెందిన కంపన్ నాగలక్ష్మి (26) అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె శనివారం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు అర్బన్ పోలీసులు తెలిపారు. ఆమె ప్రేమ వివాహం చేసుకొని గత రెండు సంవత్సరాలుగా భర్తకు దూరంగా ఉంటున్నది. నరసరావుపేట సెంటర్‌లో పూలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నది. ఐతే భర్తతో దూరంగా ఉంటున్న నేపథ్యంలో తన తల్లితో తలెత్తిన మనస్పర్థలతో ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. అర్బన్ ఎస్ఐ సుమన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



జీతాలు చెల్లించాలని ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

జీతాల కోసం పారిశుధ్య కార్మికుల ధర్నా

జీతాలు చెల్లించకుంటే సమ్మె చేస్తామని హెచ్చరిక

నరసరావుపేట, ఏప్రిల్ 27: జీతాల కోసం నరసరావుపేట మునిసిపల్ పారిశుధ్య కార్మికులు ఆందోళనబాట పట్టారు. రెండు నెలలుగా మునిసిపాల్టీ జీల్లా చెల్లించలేదు. జీతాలు వెనువెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఏసీ గదులలో కూర్చుని ప్రభుత్వం ఇచ్చిన కారులో తిరిగే అధికారులకు సకాలంలో నెలనెలా వేతనాలా.. వీధులు శుభ్రంచేయడం చెత్తఎత్తివేసి పరిసరాలను శుభ్రం చేసి పరిసరాల శుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న పారిశుధ్య కార్మికులకు మాత్రం సకాలంలో వేతనాలు ఇవ్వడానికి ఇబ్బంది ఏంటని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అధికారులను నిలదీశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న పారిశుధ్య కార్మికులపై పురపాలక సంఘం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని విమర్శించారు. ప్రతినెల వేతనాలు సకాలంలో చెల్లించపోతుండటంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబ పోషణకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని ఇది భారంగా ఉందని కార్మికులు వాపోయారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో సకాలంలో వేతనాలు ఇస్తున్నా ఇందుకు విరుద్ధంగా నరసరావుపేట మున్సిపాలిటీలో పరిస్థితి నెలకొందన్నారు. కోట్లాది రూపాయలు పన్నులు వసూలు చేశారని ఆ డబ్బును కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు పురపాలక సంఘం అధికారులు కమిషన్లు తీసుకొని కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్నారని, కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బందిపెడితే మాత్రం సహించేది లేదన్నారు. మే నెల 2వ తేదీ నాటికి 4నెలల వేతనాలు చెల్లించకపోతే యూనియన్ ఆధ్వర్యంలో 3వ తేదీన విధులు బహిష్కరించి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం మున్సిపల్ మేనేజర్‌కు యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు టి.మల్లయ్య, కార్యదర్శి డి.యోహన్ ఏఐటీయూసీ నాయకులు పి.దీనమ్మ, సీహెచ్ జక్రం, విజయలక్ష్మి, లుధియమ్మ, రమణ, వెంకయ్య, మహాలక్ష్మి, మరియమ్మ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది మంది జూదరుల అరెస్టు

నాదెండ్ల, ఏప్రిల్ 27: మండలంలోని చందవరం గ్రామ పరిధిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని నాదెండ్ల పోలీసులు అరెస్టు చేశారు. గ్రామ పొలాల్లో కోళ్ళ ఫారం వద్ద పేకాట శిబిరంపై దాడిచేసి వారి నుంచి రూ 25,410 స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ జే బాలరామిరెడ్డి తెలిపారు.



సీఆర్ కళాశాలలో హాల్ టిక్కెట్లను పరిశీలిస్తున్న సిబ్బంది

ప్రశాంతంగా పాలిసెట్ 2024

నాదెండ్ల, ఏప్రిల్ 27: పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. గణపవరంలోని సీఆర్ కళాశాలతో పాటు చిలకలూరిపేట పట్టణంలోని ఐదు ఉన్నత పాఠశాలల్లో ఈ పరీక్షలను నిర్వహించారు. ఆరు కేంద్రాల్లో మొత్తం 2049మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1732మంది హాజరయ్యారు. 317మంది గైర్హాజరయ్యారు. ఉదయం 10గంటలకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.డేవిడ్‌రాజు, అబ్జర్వర్ కే మహమ్మద్, పల్నాడు జిల్లా కో-ఆర్డినేటర్ బీ రమాదేవి, అబ్జర్వర్ ప్రభాకరరావులు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పర్యవేక్షించారు.

వడదెబ్బ బాధితుల కోసం ఐసీయూ వార్డు



ఐసీయూను పరిశీలిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్

గుంటూరు (మెడికల్) ఏప్రిల్ 27 : ఈ వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ బాధితుల చికిత్స కోసం ఆరు పడకలతో కూడిన ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ) వార్డును ప్రభుత్వాస్పత్రిలో అందుబాటులోకి తెచ్చినట్లు ఏర్పాటు చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ వై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆసుపత్రి జనరల్ మెడిసిన్ విభాగంలో ప్రత్యేక ఐసీయూ వార్డును శనివారం అయన ప్రారంభించారు. జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శైలజ పర్యవేక్షణలో వడ దెబ్బ బాధితులకు ప్రత్యేక చికిత్సలు అందిస్తారన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటం వల్ల ప్రజలు వడ దెబ్బ బారిన పడే అవకాశం ఉందని ఆయన వివరించారు. బాధితుల్లో తలనొప్పి, తల తిరగడం, నీరసం, వికారం, శ్వాస పీల్చడం కష్టంగా మారడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వీరికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు.